జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం 7 ఆగస్టు 2026
పేజీలు : 8

## ఒడిశా నైనీ గని నుంచి తెలంగాణకు తొలి బొగ్గు



# నేను నాన్-లోకల్‌ను కాదు.. ఈ గడ్డపై పుట్టి పెరిగిన ఆదివాసి బిడ్డను



పార్టీలో కుట్ర రాజకీయాలు చేసే వారికి కార్యకర్తలే బుద్ధి చెబుతారు

గాంధీభవన్‌లో జరిగిన ఆందోళన వెనుక కొందరు నేతల రాజకీయ స్వార్థం

పార్టీ అధిష్ఠానాన్ని ప్రశ్నించడం అంటే కాంగ్రెస్‌ను బలహీనపరచడమే: డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

బీజేపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి మంచిర్యాలలో నిరసన



## సామాజిక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మరో పోరాటానికి సిద్ధం కండి



తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆద్వర్యం లో

ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ 92వ జయంతి

# సామాజిక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మరో పోరాటానికి సిద్ధం కండి



### తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆద్వర్యం లో ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ 92వ జయంతి

**మంచిర్యాల, 6, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత, తెలంగాణ జాతిపితగా గుర్తింపు పొందిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి ఉద్యమ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, 1200 మంది విద్యార్థుల ఆత్మబలిదానాల పునాదులపై తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ, అది కేవలం భౌగోళిక తెలంగాణ మాత్రమేనని, అమరవీరులు ఆశించిన సామాజిక తెలంగాణ ఇంకా సాకారం కాలేదని అన్నారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజ్యాధికారం దక్కాలంటే సామాజిక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మరో ఉద్యమం అవసరమని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆచార్య జయశంకర్ సార్ కలలు కన్న సామాజిక తెలంగాణ సాధన కోసం సబ్బండ వర్గాలు, విద్యార్థులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు మరోసారి ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. తెలంగాణ ఏర్పడితే నీళ్లు, నిధులు, నియామకాలు ప్రజలకు అందుతాయని విశ్వసించి పోరాడిన ఉద్యమకారులకు, అమరవీరులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పన్నెండున్నర సంవత్సరాలు గడిచినా రాష్ట్రంలో సీమాంధ్ర పెట్టుబడిదారుల ఆధిపత్యం కొనసాగుతోందని విమర్శించారు. 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సభలో పాల్గొన్న ఉద్యమకారులు "ప్రొఫెసర్ జయశంకర్ సార్ అమర్ హై", "తెలంగాణ ఉద్యమకారుల ఐక్యత వర్ధిల్లాలి", "తెలంగాణ అమరవీరులకు జోహార్లు", "పోరాడుదాం... సామాజిక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడుదాం" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య, ఉపాధ్యక్షుడు ఏ. గంగయ్య, నాయకులు ఎం. అంజయ్య, పేరాల రాజమల్లు, మియాపురం వీరచారి, బోనగిరి కృష్ణ, చిందం మల్లేష్, గోల్కొండ లక్ష్మీనారాయణ, పోతురాజుల చంద్రయ్య, బి. దశరథం, పి. వెంకటరత్నం, ఐ. రామయ్య, గోపతి లక్ష్మణ్‌తో పాటు తెలంగాణ ఉద్యమకారులు, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్

**మంచిర్యాల, 6, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అంకితభావంతో పోరాడిన మహనీయుడు, గొప్ప విద్యావేత్త, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ కొనియాడారు. ఆచార్య జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, దశాబ్దాల పాటు తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను సాకారం చేయడానికి ఆచార్య జయశంకర్ జీవితాన్నే అంకితం చేశారని అన్నారు. విద్య, నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో సమాజాభివృద్ధి సాధ్యమనే సందేశాన్ని ఆయన తన జీవితంతోనే చాటిచెప్పారని పేర్కొన్నారు. తొలి దశ, మలి దశ తెలంగాణ ఉద్యమాల్లో గణాంకాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించి, రాష్ట్ర సాధన కోసం ప్రజలను ఏకం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. అలాంటి మహనీయుడి ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం జీఎం కార్యాలయంలోని అన్ని విభాగాల



అధిపతులు, అధికారులు, ఉద్యోగులు ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం కృష్ణ ప్రసాద్, గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ మోతుకూరి కొమురయ్య, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, ఏజీఎం (ఫైనాన్స్) సుమలత, ఏరియా ఇంజనీర్ సురేష్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, ఏరియా పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఏరియా సర్వేయర్ నర్సింగరావు, ఎస్టేట్స్ మేనేజర్ వరలక్ష్మి, డిప్యూటీ పీఎంలు క్రాంతి కుమార్, కిరణ్, సీనియర్ పీఓ ప్రశాంత్, పిట్ సెక్రటరీ సందీప్‌తో పాటు జీఎం కార్యాలయానికి చెందిన ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య



ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన వెలుమల జయ(56) కూలీ పనులు చేసుకుంటు జీవనం కొనసాగించేది. ఆమె సోదరుడి కుమార్తె సింధూజ గురు వారం రోజున ఇంటికి రాగా తలుపులు వేసి ఉండడం చాలా దుర్వాసన రావడం తో తలుపులు పగలగొట్టి చూడగా వెలుమల జయ ఉరివేసుకొని ఉండడాన్ని గమనించిన ఆమె వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి వెళ్లి చూడగా నాలుగు రోజుల క్రితమే ఉరి వేసుకొని చనిపోయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మృతురాలు తన ఇంటిలో ఒంటరిగా ఉంటూ కూలీ పని చేస్తూ జీవనం కొనసాగించేదని బంధువులు చుట్టుపక్కల వారు తెలిపారు. మృతురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు.

## పనిముట్ల కొరతపై యాజమాన్యం నిర్లక్ష్యం

**కార్మికులకు రక్షణ పరికరాలు, పనిముట్లు వెంటనే అందించాలి**

**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఉప ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్**



**మంచిర్యాల, 6, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఉప ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్ మాట్లాడుతూ, బొగ్గు ఉత్పత్తికి అవసరమైన రక్షణ పరికరాలు, పనిముట్లు కార్మికులకు సకాలంలో అందించడంలో సింగరేణి యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. గుర్తింపు సంఘం నాయకులు జనరల్ షిఫ్టుల్లో కొనసాగుతూ గనుల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. గత గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో బాట బూట్లు, గరం కోట్లు సకాలంలో అందిస్తామని ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. గనుల్లో పనిచేసే కార్మికులకు సమయానికి ఇవ్వాల్సిన బూట్లు, సాక్సులు సరిపడా రాలేదనే కారణంతో కొందరికి మాత్రమే ఇచ్చి, మరికొందరికి ఇవ్వకుండా నిలిపివేయడం అన్యాయమ న్నారు. కొన్ని చోట్ల వాడిన బూట్లనే తిరిగి పంపిణీ చేస్తున్నప్ప టికీ, గుర్తింపు సంఘం యాజమాన్యంపై కార్పొరేట్ స్థాయిలో ఒత్తిడి తీసుకురావడంలో విఫలమైందని విమర్శించారు. వర్షాకాలంలో సివిల్ వాల్వ్‌మెన్‌లకు ఇవ్వాల్సిన రెయిన్ కోట్లు, రెంచ్ పానాలు ఇప్పటికీ అందించలేదని, అలాగే సెక్యూరిటీ విభాగం సిబ్బందికి యూనిఫాం క్లాత్, బూట్లు కూడా ఇవ్వలేదని తెలిపారు. కార్మికులకు అవసరమైన రక్షణ పరికరాలు, పనిముట్లు లేకుండా విధులు ఎలా నిర్వహిస్తారని యాజమాన్యాన్ని ప్రశ్నించారు. చిన్న తప్పు జరిగినా కార్మికులపై చర్యలు తీసుకునే యాజమాన్యం, కార్మికులకు రావాల్సిన రక్షణ పరికరాలు, పనిముట్లు సకాలంలో అందించడంలో విఫలమైన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వెల్లడించాలని అల్లి రాజేందర్ డిమాండ్ చేశారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్

## సీపీ అంబర్ కిషోర్ ఝా

### కమిషనరేట్ పోలీస్ కార్యాలయంలో ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**మంచిర్యాల, 6, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం అదనపు డీసీపీ, అధికారులు, పోలీసు సిబ్బంది చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, తెలంగాణ సిద్ధాంతకర్తగా ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధనకే అంకితం చేశారని కొనియాడారు. 1969 తెలంగాణ ఉద్యమం, నాన్ ముల్కీ ఉద్యమం, "ఇడ్లీ–సాంబార్ గో బ్యాక్" ఉద్యమం, మలిదశ తెలంగాణ ఉద్యమం వంటి పలు ఉద్యమాల్లో పాల్గొని, దేశవ్యాప్తంగా వివిధ వేదికలపై తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించారని అన్నారు. ఆరు దశాబ్దాలపాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి, ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యపరిచిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని పేర్కొన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పోలీసు శాఖ ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు దామోదర్, రమేష్, ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

### బీజేపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి మంచిర్యాలలో నిరసన





**మంచిర్యాల, 6, ఆగస్టు (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు . విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురువారం మంచిర్యాల పట్టణంలో "ఫీజుల బకాయిల బీజేపీ లడాయి" పేరుతో నిరసన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండె, బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తదితరులు డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను సకాలంలో విడుదల చేయకుండా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. డిగ్రీ, ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యార్థులకు సుమారు రూ.14 వేల కోట్ల మేర స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏతం శివకృష్ణ, బొలిశెట్టి అశ్విన్, దుర్గం అశోక్, తుల ఆంజనేయులు, గాజుల ముఖేష్ గౌడ్, బోట్ల అనిత, కస్తూరి నాగరాజు, బేరా సత్యనారాయణ, పెద్దపల్లి పురుషోత్తం, జోగుల శ్రీదేవి, ఎనగందుల కృష్ణమూర్తి, కమలాకర్ రావు, పట్టి వెంకటకృష్ణ, పచ్చ స్వప్నరాణి, ఆడే ప్రేమ్ సింగ్, అమిరిశెట్టి రాజ్‌కుమార్, కొండ వెంకటేష్, రెడ్డిమల్ల అశోక్, సాయి ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శి

### కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 6, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆచార్య జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండేతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జయశంకర్ జీవితాంతం పోరాడారని, తెలంగాణ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఉద్యమానికి దిశానిర్దేశం చేశారని అన్నారు. ప్రజల అభివృద్ధి, స్వాభిమానమే ఆయన ఆశయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయ సాధనలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకోగా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 6, ఆగస్టు (ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, ఇతర జిల్లా అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవాన్ని ప్రజలంతా విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని సూచించారు. మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించవచ్చని, భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలతో కష్టపడి చదివితేనే విజయం

## ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ

**మంచిర్యాల, 6, ఆగస్టు (ప్రజాజ్యోతి):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కష్టపడి చదవాలని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ సూచించారు. జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధన కోసం పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సేవల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే పోటీ పరీక్షల కు క్రమశిక్షణతో సన్నద్ధం కావాలని తెలిపారు .ఈ సందర్భంగా



విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ఆయన, క్రీడల్లో పాల్గొని వారితో మమేకమయ్యారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి భవిష్యత్తు లక్ష్యాలను తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ శిరీష, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు

– జీఎం రాధాకృష్ణ.

**మందమర్రి, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు.ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం, హక్కుల కోసం జీవితాంతం కృషి చేసి ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడి గా కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ ఆవశ్యకతను శాస్త్రీయ దృక్పథంతో ప్రజలకు వివరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని



పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, డీజీఎం (పర్సనల్) సీహెచ్. అశోక్, సీనియర్ పీఓ సత్యనారాయణ, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులర్పించారు

# గద్దర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

## సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టి. మణిరామ్ సింగ్

## యుద్ధనౌక గద్దర్ మూడో వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**మంచిర్యాల, 6, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విప్లవ సాంస్కృతిక యోధుడు, ప్రజాకవి గద్దర్ మూడో వర్ధంతిని పురస్కరించుకుని అంబేద్కర్ చౌరస్తా (కాంటా చౌరస్తా) వద్ద ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టి. మణిరామ్ సింగ్ మాట్లాడుతూ, గద్దర్ తన గళంతో విప్లవోద్యమానికి, తెలంగాణ ఉద్యమానికి అపారమైన స్ఫూర్తినిచ్చిన మహనీయుడని అన్నారు.




తన పాటలతో యువతలో చైతన్యం నింపి ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన గద్దర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సాంస్కృతిక ఉద్యమానికి ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని, ఆయన లేని లోటు తీరనిదన్నారు. గద్దర్ ఆశయాలను నేటి తరానికి చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు నీరటి రాజన్న, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. మణిరామ్ సింగ్, గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా, శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు మేకల పోచమల్లు, టీయూసీఐ రాష్ట్ర నాయకుడు శంకర్, సింగరేణి గని కార్మిక సంఘం నాయకుడు అంబాల మహేందర్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక నాయకులు దోలి సుకుమార్, గంగారాం తదితరులు పాల్గొని గద్దర్‌కు ఘన నివాళులర్పించారు.

# ఆచార్య జయశంకర్ ఆశయ సాధనకు బీసీలు ఐక్యంగా ఉద్యమించాలి

## బీసీ సమాజ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్



**మంచిర్యాల, 6, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఆచార్య జయశంకర్ ఆశయ సాధనకు బీసీలు ఐక్యంగా ఉద్యమించాలని బీసీ సమాజ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు . తెలంగాణ జాతిపిత, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా బీసీ సమాజ్ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల ఐబి మున్సిపల్ కార్యాలయం రోడ్డు చౌరస్తాలో ఘనంగా నివాళులర్పించారు. ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నిర్వహించిన సమావేశంలో బీసీ సమాజ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ తన జీవితాన్నంతా అంకితం చేశారని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పోరాటానికి మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కూడా ఆయన ఆశయాలను పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీలు, బలహీన వర్గాలు, యువత, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడమే ఆచార్య జయశంకర్‌కు నిజమైన నివాళి అవుతుందని చెప్పారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీల ప్రయోజనాలకు విరుద్ధమైన పాలన కొనసాగుతోందనే భావన ప్రజల్లో పెరుగుతోందని పేర్కొన్నారు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో తగిన ప్రాతినిధ్యం, అవకాశాలు పొందలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలపై జరుగుతున్న అన్యాయాలు, వివక్షలు, దాడులను సంఘటితంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీసీ వర్గాలకు చెందిన వివిధ కులాలు ఐక్యంగా ముందుకు వస్తేనే సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం, రాజ్యాధికార సాధన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక బీసీ రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే బీసీల సంక్షేమం, భద్రత, విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యానికి ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని కోరారు. బీసీల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన, రాజకీయ ప్రాతినిధ్యం పెంపు కోసం బీసీ సమాజ్ ఆధ్వర్యంలో మరింత సంఘటితంగా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆచార్య జయశంకర్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా ఉపాధ్యక్షులు వైద్య భాస్కర్, బొలిశెట్టి లక్ష్మణ్, జిల్లా నాయకులు ఎదునూరి రమేష్, వీర్ల మదన్, విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగంటి శ్రీనివాస్, కార్పెంటర్ సంఘం మంచిర్యాల అధ్యక్షుడు పెద్దోచ్ హనుమంతు, గంగపుత్ర సంఘ జిల్లా నాయకుడు మంచర్ల సదానందం, కురుమ సంఘ జిల్లా నాయకుడు పొట్టాల మల్లేష్, గాండ్ల జిల్లా నాయకుడు జక్కం రవీందర్, బీసీ సమాజ్ నాయకులు బద్రి శ్రీనివాస్, వెన్నంపల్లి మురళి, గుండ్ల లక్ష్మణ్, తాటిపాముల సమ్మయ్య, దురిశెట్టి రాజేందర్ ప్రసాద్, సత్యనారాయణ చారి, రాజా చారి, బండారి సత్యం, పరిపెల్లి రాజేష్, మూడేపల్లి రమేష్, నగునూరి సారయ్య తదితరులు పాల్గొని ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళులు అర్పించారు.

# ఒడిశా నైనీ గని నుంచి తెలంగాణకు తొలి బొగ్గు

సింగరేణి చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచిన ఘట్టం

**జైపూర్, ఆగస్టు 6:** ప్రజా జ్యోతి సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని అరుదైన ఘట్టానికి గురువారం సాక్ష్యమైంది. ఒడిశా రాష్ట్రంలోని సింగరేణి నైనీ బొగ్గు గని నుంచి లోడ్ చేసిన తొలి బొగ్గు రైల్వే రేకు సుమారు 1,131 కిలోమీటర్ల ప్రయాణం పూర్తి చేసి మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ)కి చేరుకుంది. ఇతర రాష్ట్రంలో ఉన్న సింగరేణి గని నుంచి తెలంగాణకు బొగ్గు చేరడం సంస్థ చరిత్రలో ఇదే తొలిసారి కావడంతో ఎస్టీపీపీలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ చారిత్రక సందర్భంగా విదేశీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు వీడియో సందేశం ద్వారా సింగరేణి యాజమాన్యం, అధికారులు, కార్మికులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తెలంగాణ విద్యుత్ అవసరాలే రాష్ట్ర ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని, బొగ్గు ఉత్పత్తితో పాటు విద్యుత్ ఉత్పత్తిలోనూ సింగరేణి రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తోందని కొనియాడారు. ఒడిశాలోని నైనీ గని నుంచి తెలంగాణకు బొగ్గు సరఫరా ప్రారంభం కావడం సింగరేణి ప్రస్థానంలో మరో మైలురాయిగా అభివర్ణించిన భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం సంస్థ విస్తరణకు సంపూర్ణ సహకారం అందిస్తోందని తెలిపారు. తాడిచెర్ల-2, మణుగూరు డిప్‌సైడ్ బ్లాకులను సింగరేణికి సాధించామని, భవిష్యత్తులో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పాటు విదేశాల్లోనూ సంస్థ విస్తరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్ రంగాల్లోనూ సింగరేణి అడుగుపెట్టి ప్రపంచ స్థాయి మైనింగ్ సంస్థగా ఎదగాలని ఆకాంక్షించారు. నైనీ సమీపంలోని హిందోల్ రైల్వే సైడింగ్ నుంచి బయలుదేరిన తొలి రైల్వే రేకులోని 59 బోగీల ద్వారా సుమారు 4 వేల టన్నుల జీ-10 గ్రేడ్ బొగ్గు ఎస్టీపీపీకి చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ బొగ్గును తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి అవసరాల కోసం వినియోగించనున్నారు. ఈ విజయవంతమైన రవాణాకు సహకరించిన తెలంగాణ ప్రభుత్వం, ఒడిశా ప్రభుత్వం, భారతీయ రైల్వేలు, సంబంధిత



అధికారులు, ఉద్యోగులకు సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎస్టీపీపీకి చేరుకున్న తొలి బొగ్గు రైల్వే రేకుకు సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ.ఎం) ఎం. తిరుమలరావు ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం కోల్ యార్డులో బొగ్గు అన్‌లోడింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ నైనీ గని నుంచి తెలంగాణకు బొగ్గు సరఫరా ప్రారంభించడం గర్వకారణమన్నారు. ఇప్పటి వరకు సింగరేణి ఇతర రాష్ట్రాలకు బొగ్గు పంపిణీ చేసినప్పటికీ, ఇతర రాష్ట్రంలోని తన సొంత గని నుంచి స్వరాష్ట్రానికి బొగ్గు తరలించడం సంస్థ చరిత్రలో అరుదైన ఘట్టమని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో కొత్త బొగ్గు బ్లాకులు సంస్థకు లభించడం సింగరేణి భవిష్యత్ అభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు. డైరెక్టర్ (ఈ.ఎం) ఎం. తిరుమలరావు మాట్లాడుతూ, రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చడంలో ఎస్టీపీపీ కీలక పాత్ర పోషిస్తోందని, ప్రస్తుతం మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ యూనిట్ నిర్మాణం వేగంగా కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చిరంజీవి, జనరల్ మేనేజర్ నర్సింహారావు, గుర్తింపు కార్మిక సంఘం నాయకుడు రాజ్‌కుమార్, కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్ జనప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్‌తో పాటు అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్యం గొప్పదైతే విజయం మీ సొంతం



**మంచిర్యాలరూరల్ ఆగస్టు06(ప్రజాజ్యోతి)** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు క్రమశిక్షణతో కష్టపడి చదవాలని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్య,వసతి,ఇతర సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలుచేశారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని ప్రభుత్వ సేవలు సహా వివిధ పోటీ పరీక్షలకు ఇప్పటి నుంచే క్రమబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. విజయానికి కష్టపడి చదవడం, సమయ పాలన, పట్టుదలే కీలకమని వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి, వారితో క్రీడల్లో పాల్గొంటూ ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతూ చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపల్ శిరీష, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైరిస్క్ గర్భిణుల సంరక్షణపై ఆరోగ్య కార్యకర్తలకు రీ-ఓరియంటేషన్ శిక్షణ

మాతా-శిశు మరణాల తగ్గింపే లక్ష్యం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

**మంచిర్యాల, 6, ఆగస్టు (ప్రజాజ్యోతి):** జిల్లాలో హైరిస్క్ గర్భిణుల గుర్తింపు, మాతా-శిశు సంరక్షణ సేవల మెరుగుదల, మాతా-శిశు మరణాల తగ్గింపు లక్ష్యంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆరోగ్య కార్యకర్తలకు రీ-ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ గురువారం ప్రారంభించారు. వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం ఆధ్వర్యంలో, ఆర్మాన్ ఎన్జీవో సహకారంతో నిర్వహించిన ఈ శిక్షణలో డాక్టర్ కె. విద్యాసాగర్, డాక్టర్ పవన్ రెడ్డి శిక్షణ అందించారు. తొలి విడతలో జిల్లాలోని 75 మంది ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి, అవసరమైన వైద్య సేవలు అందించడం ద్వారా మాతా-శిశు మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. చిన్న వయస్సులో గర్భధారణ, 35 సంవత్సరాల తర్వాత గర్భం దాల్చడం, అధిక లేదా తక్కువ బరువు, మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, గతంలో నెలలు నిండకముందే ప్రసవం, కవల గర్భం, ప్రసవానికి ముందు రక్తస్రావం, మూర్ఛ వ్యాధి, క్షయ, మలేరియా, గతంలో సి-సెక్షన్ ద్వారా ప్రసవం, మానసిక ఆరోగ్య సమస్యలు, హెచ్ఐవీ, సిఫిలిస్, మల్టీగ్రావిడ, కామెర్లు, సికిల్ సెల్ అనీమియా, గుండె సంబంధిత వ్యాధులు, పిండం ఎదుగుదల లోపం, దీర్ఘకాలిక వ్యాధులు వంటి పరిస్థితులన్నీ హైరిస్క్ గర్భధారణ పరిధిలోకి వస్తాయని వివరించారు. ఇలాంటి గర్భిణులకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, సమయానికి వైద్య పరీక్షలు, ప్రత్యేక పర్యవేక్షణపై ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో సురక్షిత మాతృత్వాన్ని పెంపొందించేందుకు ప్రతి గర్భిణి నమోదు, కనీసం నాలుగు గర్భధారణ తనిఖీలు, పౌష్టికాహారం, ఆసుపత్రిలో ప్రసవం, అత్యవసర సేవల వినియోగం, ప్రసవానంతర సంరక్షణ, ఆశా కార్యకర్తల ద్వారా ఇంటి సందర్శనలు, శిశువులకు పూర్తి టీకాలు, తల్లులకు కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే 108 అత్యవసర అంబులెన్స్ సేవలు, 102 సేవలు, తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, ప్రసవానంతరం ఆరు వారాల విశ్రాంతి, శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాతా-శిశు సంరక్షణ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణశ్రీ, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్, డిపిహెచ్ఎన్ ఆర్.ఎస్. పద్మ, సీహెచ్‌వోలు కాకిరాల వెంకటేశ్వర్లు, నాందేవ్, డీడీఎం ప్రవళిక భాగ్య, డీపీఓ ప్రశాంతి, కార్యాలయ సూపరింటెండెంట్ విశ్వేశ్వర్ రెడ్డి, సూపర్వైజర్ వసుమతి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఐటిఐ ఏటీసీలో ద్వితీయ దశ ప్రవేశాలకు నోటిఫికేషన్




**జన్నారం,ఆగస్టు6 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం ఉపాధి, శిక్షణ శాఖ 2026-27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ ఐటీఐలు, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో గురువారం ద్వితీయ దశ ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీ జన్నారం ప్రిన్సిపాల్ వై.రమేశ్ తెలిపారు. గురువారం నుంచి ఈ నెల 15వరకు ప్రతిరోజూ వాక్ ఇన్ ప్రవేశాలు నిర్వహించబడ తాయన్నారు. దరఖాస్తులు కోసం అధికారిక వెబ్ సైట్ ఐటీఐ.తెలంగాణ. జీవోవీ.ఇన్ లో దరఖాస్తులు నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హులైన విద్యార్థులు ఆలస్యం చేయకుండా వెంటనే వెబ్సై ట్లో దరఖాస్తు చేసి, ఒరిజినల్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీ కార్యాలయాలకు హాజరై తమ సీటును ఖాయం చేసుకోవాలని కోరారు.

## ఐగాట్ కర్మయోగి పోర్టల్‌లోకి సింగరేణి ఉద్యోగులు

**వ్యక్తిగత ఈ-మెయిల్ ఐడీల నవీకరణకు యాజమాన్యం ఆదేశాలు**

**మంచిర్యాల, 6, ఆగస్టు ((ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వ మిషన్ కర్మయోగి కార్యక్రమంలో భాగంగా సింగరేణి కొల్లియరీస్ కంపెనీ లిమిటెడ్ ఉద్యోగులను ఐగాట్ కర్మయోగి పోర్టల్‌లో నమోదు చేసేందుకు సింగరేణి యాజమాన్యం చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు సిబ్బంది నిర్వహణ విభాగం (కార్పొరేట్) అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, విభాగాధిపతులకు సర్క్యులర్ జారీ చేసింది. సర్క్యులర్ ప్రకారం, సంస్థలోని ఎగ్జిక్యూటివ్‌లు, ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగుల పేరు, ఉద్యోగి కోడ్, హోదా, మొబైల్ నంబర్, వ్యక్తిగత ఈ-మెయిల్ ఐడీ వివరాలను ఎస్ఏపీ--హెచ్ఆర్ డేటాబేస్‌లో నవీకరించనున్నారు. ఇందుకోసం ప్రతి ఉద్యోగి వ్యక్తిగత ఈ-మెయిల్ ఐడీని ఆగస్టు 14లోగా సేకరించి ఎస్ఏపీ--హెచ్ఆర్లో నమోదు చేయాలని అన్ని ఏరియాలకు ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఐగాట్ కర్మయోగి డిజిటల్ లెర్నింగ్ వేదిక ద్వారా ఉద్యోగులు ఆన్‌లైన్ శిక్షణ, వీడియో పాఠాలు, నైపుణ్యాభివృద్ధి కోర్సులు, అసెస్‌మెంట్‌లు, సర్టిఫికెట్లు పొందే అవకాశం కల్పించబడుతుంది. ప్రజా సేవల అందజేతలో ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని సర్క్యులర్‌లో తెలిపారు .ఈ కార్యక్రమం అమలు, పర్యవేక్షణ కోసం టి.బి. హర ప్రసాద్, హెచ్‌వోడీ (ఐటీ)ని సింగరేణి నోడల్ ఆఫీసర్‌గా నియమించారు. ఎస్ఏపీ--హెచ్ఆర్లో డేటా నవీకరణ పురోగతిపై ప్రతి వారం డీజీఎం (పర్సనల్), ఎస్ఏపీ--హెచ్ఆర్కు నివేదిక సమర్పించాలని యాజమాన్యం ఆదేశించింది. ఉద్యోగుల నమోదు ప్రక్రియను అన్ని ఏరియాలు అత్యంత ప్రాధాన్యంతో పూర్తి చేయాలని సూచించింది.

## జయశంకర్ ఆశయాలు చిరస్మరణీయం

**తహసీల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు**



**జైపూర్ ఆగస్టు 6 ప్రజా జ్యోతి** జైపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తిదాత ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు.తహసీల్దార్ వనజా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ వనజా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షను దేశవ్యాప్తంగా వినిపిస్తూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అవిశ్రాంతంగా శ్రమించిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మ పాలతోనే ఆరోగ్యానికి బంగారు బాట.



**మందమర్రి, ఆగస్టు 06( ప్రజాజ్యోతి ):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంచిర్యాల జిల్లా మందమర్రిలోని అంగడి బజార్ పద్మశాలి భవన్‌లో గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన కల్పించడంతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించి, పదవీ విరమణ పొందిన అంగన్వాడీ ఆయాలను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రఫీ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని, పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం ద్వారా శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, దీంతో పిల్లలు ఆరోగ్యంగా ఎదగడంతో పాటు పోషకాహార లోపం, అంటువ్యాధుల నుంచి రక్షణ పొందుతారని వివరించారు. గర్భిణీలు సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల్లో తల్లి--శిశు సంక్షేమానికి అంగన్వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.అనంతరం పదవీ విరమణ పొందిన అంగన్వాడీ ఆయాలను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో సీడీపీఓ విష్ణుప్రియ, సూపర్వైజర్ స్వప్న, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తల్లిపాల ప్రాధాన్యంపై ఆరోగ్య అవగాహన కల్పించి, అవసరమైన సూచనలు అందించారు.

## రామారావుపేట గ్రామ పంచాయతీని తనిఖీ చేసిన మండల అభివృద్ధి అధికారి



**జైపూర్ ఆగస్టు 6 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని రామారావుపేట గ్రామ పంచాయతీని మండల అభివృద్ధి అధికారి శ్రీపతి బాపురావు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి, వాటిని ఎప్పటికప్పుడు నవీకరిస్తూ క్రమబద్ధంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికను నిర్దేశిత గడువులోగా పూర్తిచేయడంతో పాటు, సంకల్ప గ్రామసభలను వెంటనే నిర్వహించి ముగించాలని సూచించారు. గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల గుర్తింపు, ధ్రువీకరణ ప్రక్రియను ఆగస్టు 13వ తేదీలోపు పూర్తిచేయాలని, అలాగే గ్రామంలో ఇంకా గృహ నిర్మాణానికి అర్హులైన కుటుంబాలు ఉంటే వారి వివరాలను సేకరించి ఇందిరమ్మ గృహాల అర్హుల జాబితాను సిద్ధం చేయాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు.అనంతరం గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలను సందర్శించిన మండల అభివృద్ధి అధికారి, అక్కడ అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు.ఈ తనిఖీలో గ్రామ సర్పంచ్ పులి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి డి. రజిత, ప్రధానోపాధ్యాయుడు సంతోష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పీజీ సెట్‌లో శ్రీహర్ష విద్యార్థుల ప్రతిభ



**మంచిర్యాలరూరల్ ఆగస్టు06(ప్రజాజ్యోతి)**తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన టీజీ సీపీజీఈటీ--2026 ఫలితాల్లో శ్రీహర్ష కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచి కళాశాలకు మరోసారి గుర్తింపు తీసుకొచ్చారు.ఎంఎస్సీ స్టాటిస్టిక్స్ విభాగంలో గోదారి వైష్ణవి రాష్ట్రంలో 25వ ర్యాంకు, పొట్ల హరిణి 57వ ర్యాంకు, జాడి సంధ్యారాణి 257వ ర్యాంకు సాధించారు. అలాగే ఎంఎస్సీ ఫుడ్ సైన్స్ విభాగంలో సీహెచ్ రాణి 265వ ర్యాంకు,బి.అక్షిత 420వ ర్యాంకు దక్కించుకున్నారు.వీరితో పాటు మరో ఎనిమిది మంది విద్యార్థులు వెయ్యిలోపు ర్యాంకులు సాధించి ప్రతిభ చాటారు.ఈసందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల చైర్మన్ పల్లె భూమేష్, డైరెక్టర్లు పోటు మనోహర్ రెడ్డి,తనుగుల శ్రావణ్, ప్రిన్సిపాల్ ఆరెల్లి అనితతో పాటు అధ్యాపక బృందం ఘనంగా అభినందించి సత్కరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, కళాశాలలో డిగ్రీ విద్యతో పాటు విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని పీజీ ప్రవేశ పరీక్షలు,పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఆ శిక్షణ ఫలితంగానే ఈసారి టీజీ సీపీజీఈటీలో విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు.ఉన్నత విద్య కోసం విశ్వవిద్యాలయాల్లో అడుగుపెట్టనున్న ఈ విద్యార్థులు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు పోటీ పరీక్షల్లోనూ రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దడమే శ్రీహర్ష కళాశాల లక్ష్యమని యాజమాన్యం వెల్లడించింది.

# ఒడిశా నుంచి తెలంగాణకు నైనీ బొగ్గు చేరిక

**సింగరేణి చరిత్రలో చారిత్రక ఘట్టం**
**రాష్ట్ర విద్యుత్ అవసరాలకే తొలి ప్రాధాన్యం**
**సింగరేణి విస్తరణకు ప్రజా ప్రభుత్వ సంపూర్ణ సహకారం**
**అంతర్జాతీయ స్థాయిలోనూ సంస్థ విస్తరణకు కృషి చేస్తాం**
**ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సందేశం**





**మంచిర్యాల, 6, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి చరిత్రలో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ఒడిశా రాష్ట్రంలోని సింగరేణి నైనీ బొగ్గు గని నుంచి లోడ్ చేసిన తొలి బొగ్గు రైల్వే రేకు సుమారు 1,131 కిలోమీటర్ల ప్రయాణం పూర్తి చేసి గురువారం ఉదయం మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎస్టీపీపీ)కి చేరుకుంది. ఇతర రాష్ట్రంలోని సింగరేణి గని నుంచి తెలంగాణకు బొగ్గు సరఫరా కావడం సంస్థ చరిత్రలో ఇదే తొలిసారి కావడంతో ఎస్టీపీపీలో పండుగ వాతావరణం నెలకొంది. విదేశీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు వీడియో సందేశం ద్వారా సింగరేణి యాజమాన్యం, అధికారులు, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని, తెలంగాణ అభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందన్నారు. సింగరేణి విస్తరణ, బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. ఇటీవల తాడిచెర్ల--2, మణుగూరు డిప్‌సైడ్ బ్లాకులను సంస్థకు కేటాయించినట్లు పేర్కొంటూ, భవిష్యత్తులో దేశంలోని ఇతర రాష్ట్రాలు, విదేశాలకు కూడా సింగరేణి విస్తరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్ రంగాల్లో అడుగుపెట్టి ప్రపంచ స్థాయి మైనింగ్ సంస్థగా సింగరేణిని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. నైనీ సమీప హిందోల్ రైల్వే సైడింగ్‌లో లోడ్ చేసిన తొలి రైల్వే రేకులోని 59 బి ఓ ఎక్స్ ఎన్ వేగన్ల ద్వారా సుమారు 4,000 టన్నుల జి-10 గ్రేడ్ బొగ్గు తెలంగాణకు చేరింది. ఈ బొగ్గును రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం వినియోగించనున్నారు. ఒడిశా నుంచి తెలంగాణకు తొలి బొగ్గు రవాణా విజయవంతం కావడంలో సహకరించిన తెలంగాణ ప్రభుత్వం, ఒడిశా ప్రభుత్వం, భారతీయ రైల్వేలు, సంబంధిత అధికారులు, ఉద్యోగులకు సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి చేరుకున్న తొలి నైనీ బొగ్గు రైల్వే రేకుకు డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈఅండ్ఎం) ఎం. తిరుమలరావు ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం కోల్ యార్డులో బొగ్గు అన్‌లోడింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ విద్యుత్ అవసరాలకు పెద్దపీట వేస్తూ నైనీ గని నుంచి బొగ్గు సరఫరా ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి వరకు ఇతర రాష్ట్రాలకు బొగ్గు సరఫరా చేసిన సింగరేణి, ఇప్పుడు ఇతర రాష్ట్రంలోని తన గని నుంచి స్వరాష్ట్రానికి బొగ్గు తరలించడం సంస్థ చరిత్రలో అరుదైన ఘట్టమని అన్నారు. డైరెక్టర్ (ఈఅండ్ఎం) ఎం. తిరుమలరావు మాట్లాడుతూ, ప్రస్తుతం ఎస్టీపీపీ రాష్ట్ర విద్యుత్ అవసరాల తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తోందని, మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ యూనిట్ నిర్మాణంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ ఈడీ సిహెచ్ చిరంజీవి, జీఎం ఎం. నరసింహారావు, జీఎం (ఈ,ఎం) సూర్యనారాయణ రాజు, గుర్తింపు కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ వీరభద్రం, కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్ జనప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్, ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు, అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**టీఎన్‌జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి**



**మంచిర్యాల, 6, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రం విద్య, వైద్యం, మౌలిక వసతుల రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని టీఎన్‌జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతి టీఎన్‌జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మంచిర్యాల ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని అన్నారు. జేఏసీ ఏర్పాటు ద్వారా ఉద్యోగులు ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా టీఎన్‌జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటడం జరిగిందని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మంచిర్యాల జిల్లా టీఎన్‌జీవో తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కేజియా రాణి, అంజయ్య, తిరుపతి, రామ్‌కుమార్, నరేందర్, సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు సునీత, ప్రభు, పద్మలత, స్పోర్ట్స్ సెక్రటరీ కుమార్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, మందమర్రి యూనిట్ అధ్యక్షుడు సుమన్, లక్సెట్టిపేట యూనిట్ అధ్యక్షుడు శ్రీనివాస్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, కార్యదర్శి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# బీఎన్ఆర్‌కేఎస్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ 92వ జయంతి వేడుకలు



**మంచిర్యాల, 6, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణ జాతిపిత, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా బీఎన్ఆర్‌కేఎస్ మంచిర్యాల కార్యాలయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు చిందం శంకర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు పడాల రామన్న జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చిందం శంకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నంతా అంకితం చేసి, ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా నిలిచిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల సదానందం, పట్టణ గౌరవ అధ్యక్షుడు సిరిపురం మల్లేష్, పట్టణ సహాయ కార్యదర్శి భీమయ్య, ప్రచార కార్యదర్శి ఇప్ప సురేష్, బాపురావు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసన.. జైల్ భరోను జయప్రదం చేయాలి

**కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్దఎత్తున పాల్గొనాలని రాజేందర్, దుర్గం దినాకర్ పిలుపు**



**ఆసిఫాబాద్ ఆగస్టు 6 ప్రజా జ్యోతి** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాజేందర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం దినాకర్ పిలుపునిచ్చారు. గురువారం వాంకిడి మండల కేంద్రంలోని హమాలీ కార్యాలయం వద్ద కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. జిల్లాలోని 335 గ్రామాల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టడంతో పాటు 15 మండల కేంద్రాలు, రెండు పురపాలక కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మిక చట్టాల మార్పులతో కార్మికుల హక్కులు బలహీనపడతాయని, పనిగంటలు పెరిగే అవకాశం ఉందని, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు కార్మిక నియమాలను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని, ఆశా, అంగన్‌వాడీ, రోజువారీ కూలీలు, కాంట్రాక్టు ఉద్యోగులు, పురపాలక కార్మికులు తదితరులకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే జైల్ భరో కార్యక్రమంలో జిల్లాలోని కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సురేష్, పోసన్న, మధు, విలాస్, సంతోష్, ధర్మ తదితరులు పాల్గొన్నారు

# సహారా బాధితులకు అండగా నిలుస్తా.. డిపాజిటర్లకు న్యాయం జరిగేలా కృషి చేస్తా

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**జంతర్ మంతర్‌లో సహారా బాధితుల నిరసనకు హాజరైన వారికి ఎం. పి. సంఘీభావం**



**మంచిర్యాల, 6, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సహారా బాధితులకు అండగా నిలుస్తానని, డిపాజిటర్లకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హామీ ఇచ్చారు. న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దేశవ్యాప్తంగా సహారా బాధితులు గురువారం నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరై తమ సంఘీభావాన్ని ప్రకటించారు. లక్షలాది మంది డిపాజిటర్లు, ఏజెంట్లు, మద్దతుదారులు తమ కష్టార్జిత సొమ్మును వెంటనే తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఈ నిరసనలో ఆయన పాల్గొని బాధితులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా తమ సొంత డబ్బు కోసం ఎదురుచూస్తున్న సహారా డిపాజిటర్ల సమస్యను పరిష్కరించడం అత్యవసరమన్నారు. తమ జీవితకాల పొదుపులను సహారాలో పెట్టుబడి పెట్టిన అనేక మంది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల కష్టార్జిత సొమ్ము వారికి సకాలంలో అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, అన్యాయానికి గురైన ప్రతి వర్గానికి అండగా నిలవడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు. సహారా బాధితుల సమస్యను పార్లమెంట్‌తో పాటు సంబంధిత వేదికలలో కూడా ప్రస్తావించి న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలివచ్చిన సహారా బాధితులు, ఏజెంట్లు, మద్దతుదారులు తమ డిపాజిట్లను వెంటనే తిరిగి చెల్లించాలని నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. బాధితుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణమే పరిష్కారం చూపాలని వారు కోరారు. ఈ నిరసనలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొని తమకు సంఘీభావం ప్రకటించడం వల్ల బాధితుల్లో మరింత ధైర్యం, నమ్మకం పెరిగిందని నిరసనకారులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంపీ చూపుతున్న చొరవ అభినందనీయమని వారు అభిప్రాయపడ్డారు.

## సామాజిక చైతన్య నాటకాలకు సింగరేణి శ్రీరాంపూర్ వేదిక

**రెండు రోజుల పాటు అంబేద్కర్, జ్యోతిబా పూలేపై నాటక ప్రదర్శనలు**

**శ్రీరాంపూర్ ఏరియా జి.ఎం . మునిగంటి శ్రీనివాస్**



**మంచిర్యాల, 6, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సామాజిక ఐక్యత, అక్షరాస్యత, సామాజిక చైతన్యాన్ని ప్రజల్లో పెంపొందించే లక్ష్యంతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ శ్రీరాంపూర్ ఏరియా ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ప్రత్యేక నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నస్పూర్ సీఈఆర్ క్లబ్ ప్రాంగణంలోని గోదావరి ఫంక్షన్ హాల్లో ఈ ప్రదర్శనలు జరగనున్నాయని వివరించారు . ఆగస్టు 8 శనివారం సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత విశేషాలు, సామాజిక సేవను ప్రతిబింబించే "సంఘం శరణం గచ్చామి" నాటకం ప్రదర్శించనున్నారు. అలాగే ఆగస్టు 9 ఆదివారం సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మహాత్మా జ్యోతిబా పూలే జీవిత సందేశాన్ని ఆవిష్కరించే "సత్యశోధన" నాటకాన్ని ప్రదర్శించనున్నారు. ఈ నాటక ప్రదర్శనలకు శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సింగరేణి పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సేవా సభ్యులు, ఏరియా పరిధిలోని కాలనీలు, బస్తీల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వీక్షించి సామాజిక చైతన్య కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# నేడు (ఆగస్ట్ ,7 ) జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా

**చేనేతకు చేయూత నివ్వాలి- విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్**




**మంచిర్యాల, 6, ఆగస్టు (ప్రజాజ్యోతి):** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత పరిశ్రమను పరిరక్షించడం, నేతన్నలకు చేయూతనివ్వడం ప్రతి భారతీయుడి బాధ్యత అని విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో స్వదేశీ భావనకు ప్రతీకగా నిలిచిన చేనేత పరిశ్రమను గౌరవించడం, చేనేత కార్మికుల సేవలను గుర్తించడం, ప్రజల్లో చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించడం జాతీయ చేనేత దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. 1905 ఆగస్టు 7న ప్రారంభమైన స్వదేశీ ఉద్యమాన్ని స్మరించుకుంటూ కేంద్ర ప్రభుత్వం 2015 నుంచి జాతీయ చేనేత దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. భారతదేశ చేనేత పరిశ్రమ ప్రపంచంలోనే అత్యంత పురాతనమైనదని, వేల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ కళ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. తెలంగాణలో పోచంపల్లి ఇకత్, గద్వాల్, నారాయణపేట చీరలు, ఆంధ్రప్రదేశ్‌లో మంగళగిరి, ఉప్పాడ, ధర్మవరం వంటి చేనేత ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా విశిష్ట గుర్తింపు పొందాయని తెలిపారు. ప్రతి చీర వెనుక ఒక కుటుంబం శ్రమ, నైపుణ్యం, కళాత్మకత దాగి ఉంటుందని తెలిపారు . ఆధునిక కాలంలో పవర్‌లూమ్ ఉత్పత్తుల విస్తరణ, చౌక దిగుమతి వస్త్రాలు, ముడి సరుకుల ధరల పెరుగుదల, మార్కెటింగ్ సమస్యలు, మధ్యవర్తుల ఆధిపత్యం, యువతలో ఆసక్తి తగ్గడం వంటి కారణాలతో చేనేత రంగం తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. శ్రమకు తగిన గిట్టుబాటు ధర లేక అనేక మంది నేతన్నలు వృత్తిని వదిలివేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం తర్వాత అత్యధిక ఉపాధి కల్పించే రంగాల్లో చేనేత ఒకటని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, మహిళల ఉపాధి, సంప్రదాయ కళల పరిరక్షణలో ఈ రంగం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు ప్రతి నేతన్నకు చేరేలా చూడాలని, ముడి సరుకులపై సబ్సిడీలు, తక్కువ వడ్డీ రుణాలు, ప్రత్యక్ష మార్కెటింగ్ వేదికలు, ఆన్‌లైన్ విక్రయాల ప్రోత్సాహం, ఆధునిక డిజైన్లు, యువతకు శిక్షణ వంటి చర్యలను మరింత విస్తరించాలని సూచించారు. వినియోగదారులుగా పండుగలు, వివాహాలు, అధికారిక కార్యక్రమాలు, ప్రత్యేక సందర్భాల్లో చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం ద్వారా ఒక నేతన్న కుటుంబానికి జీవనోపాధి కల్పించిన వారమవుతామని, "వోకల్ ఫర్ లోకల్" భావనను ఆచరణలో పెట్టాలంటే చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం కేవలం ఒక వేడుక కాదని, భారతీయ సంస్కృతి, స్వదేశీ స్ఫూర్తి, శ్రమజీవుల గౌరవాన్ని గుర్తు చేసే రోజని ఆళవందార్ వేణు మాధవ్ పేర్కొన్నారు. చేనేత వస్త్రాన్ని ధరించడం దేశీయ కళాకారులకు ఇచ్చే గౌరవమని, ప్రతి భారతీయుడు చేనేతకు అండగా నిలిస్తేనే ఈ గొప్ప సంప్రదాయం భావితరాలకు సజీవంగా నిలుస్తుందని అన్నారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా నిర్వహించాలి

**-- అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్**



**ఆసిఫాబాద్, ఆగస్టు 6 ప్రజా జ్యోతి** జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మార్మాట్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రతి పాఠశాలలో అవసరమైన మేరకు ఉపాధ్యాయులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్దుబాటు ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సీనియారిటీ, విద్యార్థుల సంఖ్య, పాఠశాలల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఉపాధ్యాయుల కేటాయింపులు చేపట్టాలని తెలిపారు. ఎలాంటి ఫిర్యాదులకు తావులేకుండా నిష్పాక్షికంగా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, జిల్లా సమన్వయకర్త శ్రీనివాస్, జిల్లాలోని 15 మండలాల మండల విద్యాధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఆచార్య జయశంకర్ జయంతి ఘనంగా నిర్వహణ

సవర్ఖడ గ్రామపంచాయతీలో నివాళులర్పించిన సర్పంచ్



కేరమేరి, ఆగస్టు 6 ప్రజా జ్యోతి కేరమేరి మండలంలోని సవర్ఖడ గ్రామపంచాయతీలో గురువారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొవుడే తులసీరామ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి, మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిన తెలంగాణ సిద్ధాంతకర్తగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో కేంద్ర సంఘానికి తన సేవలను మరింతగా అందించాలి

ఘనంగా టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ జన్మదిన వేడుకలు



మంచిర్యాల, 6 ఆగస్టు (ప్రజాజ్యోతి): టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు, టీజీఈజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని టీఎన్జీవో భవన్, నాంపల్లితో పాటు మంచిర్యాలలోనూ ఘనంగా వేడుకలు నిర్వహించారు. మంచిర్యాలలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ, టీఎన్జీవో మంచిర్యాల జిల్లా శాఖ తరఫున మారం జగదీశ్వర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో, ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని, టీఎన్జీవో కేంద్ర సంఘానికి తన సేవలను మరింతగా అందిస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, తిరుపతి, రాంకుమార్, సత్యనారాయణ, నరేందర్, కేజీవీ రాణి, సంయుక్త కార్యదర్శి సునీత, ప్రభు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మోసిన్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, ఉపాధ్యక్షుడు ప్రకాశ్, మందమర్రి యూనిట్ అధ్యక్షుడు సుమన్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి గద్దర్‌కు ఘన నివాళి



ఆసిఫాబాద్ , ఆగస్టు 6 ప్రజా జ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలంలోని జేత్వాన్‌లో తెలంగాణ యుద్ధనౌక, ప్రజాకవి గద్దర్ 3వ వర్ధంతిని గురువారం భారతీయ బౌద్ధ మహా సభ, అంబేద్కర్ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... గద్దర్ తన ఆట, పాటలతో అణగారిన వర్గాల ప్రజలను చైతన్యపరిచారని కొనియాడారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించే ధైర్యాన్ని ఆయన పాటలు ప్రజల్లో నూరిపోశాయని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహుల్కర్, వర్దవాస్ కమిటీ అధ్యక్షుడు దుర్గం శ్యామ్‌రావు, సమత సైనిక్ దళ్ జిల్లా ఆర్గనైజర్ రోషన్ ఉప్రే, బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ, సమాజ అధ్యక్షుడు దుర్గం లహుజి శ్యామ్‌రావు, నాయకులు రాజేశ్వర్ ఉప్రే, వర్దవాస్ కమిటీ కార్యదర్శి దుర్గం దీపక్, అంబేద్కర్ సంఘం కోశాధికారి నాగ్‌సేన్ ఉప్రే, నాయకులు విఠల్ చునార్కార్, దుర్గం శ్రీనివాస్, బౌద్ధ ఉపాసకులు పాండు జాదే, ధర్మా ఉప్రే, దుర్గం యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుర్నూలే మెంగజికి ఘన సన్మానం

మాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అభినందనలు..

ప్రజాసేవలో విజయవంతం కావాలని ఆకాంక్ష



ఆసిఫాబాద్ ఆగస్టు 6 ప్రజా జ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండల మాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గురునులే మెంగజికి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల మాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు వడై బాబురావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు శాలువా కప్పి, పూలమాలలు వేసి మెంగజిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, గురునులే మెంగజి నాయకత్వంలో వాంకిడి మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజలకు మరింత చేరువై పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ అన్ని వర్గాల ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గురునులే నారాయణ, జిల్లా అధ్యక్షులు సెండే వాసు, మండల ప్రధాన కార్యదర్శి వడై జ్యోతిబా, మండల ఉపాధ్యక్షులు అదే బాబురావు, బెండారే దివంజి, వడై ఉమేష్, గౌరవ అధ్యక్షులు వడై గౌరయ్య, మోహర్లే మహేందర్, మాలి సంఘం నాయకులు, సంఘ సభ్యులు, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వారి ఆశయాలే ప్రజాస్వామ్యానికి మార్గదర్శకం: ఆత్రం సుగుణక్క



ఆసిఫాబాద్, ఆగస్టు 6 ప్రజా జ్యోతి ప్రజాకవి గద్దర్, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలే ప్రజాస్వామ్యానికి మార్గదర్శకమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో గురువారం గద్దర్ వర్ధంతి, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా గద్దర్, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సుగుణక్క మాట్లాడుతూ గద్దర్ తన పాటలు, ఉద్యమాల ద్వారా సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ప్రజాకవి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన భావజాలం నేటికీ సమాజానికి స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు. వారి ఆశయాలను ఆచరణలో పెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని సుగుణక్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాంకిడి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప్పుల కృష్ణతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆశయాలు భవితరాలుకు స్ఫూర్తి

సర్పంచ్ ఆత్రం అన్నిగ



కెరమెరి , ఆగస్టు 6 ప్రజా జ్యోతి తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని వక్తలు పేర్కొన్నారు. గురువారం గోండుగూడ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడిన వక్తలు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ చేసిన కృషి, త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆత్రం అన్నిగ, ఆశా వర్కర్ కుంరం అంతుబాయి, గ్రామ పటేల్ చాహకటి దేవురావు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదివాసీ పెద్దలతో ఎస్పీ ఆత్మీయ సమ్మేళనం





ఆసిఫాబాద్, ఆగస్టు 6 ప్రజా జ్యోతి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'పోలీస్ మీకోసం' కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నికితా పంత్ ఐపీఎస్ గురువారం ఆదివాసీ పటేళ్లు, గిరిజన నాయకులు, గోండ్వానా పంచాయతీ రాయ్‌సెంటర్ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గిరిజనులు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ఎల్లప్పుడూ సహకరిస్తున్నారని ఎస్పీ కొనియాడారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా కుటుంబాలు శ్రద్ధ వహించాలని సూచించారు. గిరిజన యువతకు త్వరలో పోలీస్ కోచింగ్ శిక్షణ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రతి గురువారం మండల కేంద్రాల్లో 'పోలీస్ మీకోసం' కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు స్వీకరించి పరిష్కరిస్తామని తెలిపారు. జిల్లా డీఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాల్లో సేవలందించడం గౌరవంగా భావిస్తున్నానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అనంతరం గిరిజన పెద్దలను శాలువాలతో సన్మానించి కార్యక్రమంలో మాజీ ఐటీడీఏ చైర్మన్ సిడాం అర్జు మాస్టర్, గిరిజన సంఘాల నాయకులు, పటేళ్లు, రాయ్‌సెంటర్ సభ్యులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు కొమరం సీతారాం వెంకటేష్, జిల్లా సార్‌మేడి కురిసెంగ మోతిరామ్, జాతీయ నాయకులు బురుస పోచయ్య, ఆర్‌జీజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేందర్ సుధాకర్, గిరిజన సంఘాల నాయకులు ఆత్రం భీమారావు, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవా విజయ్, కోర్కెట నానేష్, పటేళ్లు, రాయ్‌సెంటర్ సభ్యులు, సార్‌మేడీలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నేను నాన్-లోకల్‌ను కాదు.. ఈ గడ్డపై పుట్టి పెరిగిన ఆదివాసి బిడ్డను'

### పార్టీలో కుట్ర రాజకీయాలు చేసే వారికి కార్యకర్తలే బుద్ధి చెబుతారు
### గాంధీభవన్‌లో జరిగిన ఆందోళన వెనుక కొందరు నేతల రాజకీయ స్వార్థం
### పార్టీ అధిష్ఠానాన్ని ప్రశ్నించడం అంటే కాంగ్రెస్‌ను బలహీనపరచడమే: డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

ఆసిఫాబాద్, ఆగస్టు 6 ప్రజా జ్యోతి కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు మరింత ముదిరాయి. ఇటీవల హైదరాబాద్ గాంధీభవన్ ఎదుట తనను వ్యతిరేకిస్తూ జరిగిన నిరసనపై జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తొలిసారిగా ఘాటుగా స్పందించారు. తనను "నాన్-లోకల్"గా చిత్రీకరిస్తూ కొందరు నాయకులు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, వ్యక్తిగత స్వార్థం, పదవుల కోసం పార్టీని బలహీనపరిచే కుట్రలు చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. గురువారం ఆసిఫాబాద్‌లోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని ప్రజల్లో బలోపేతం చేయాల్సిన నాయకులే వర్గ రాజకీయాలకు తెరతీసి కార్యకర్తలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. పార్టీ అంతర్గత అంశాలను బహిరంగ రచ్చగా మార్చడం వల్ల కాంగ్రెస్ ప్రతిష్ఠ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమీప కాలంలో గాంధీభవన్‌లో జరిగిన నిరసనను ప్రస్తావిస్తూ మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పేర్లను ప్రస్తావించిన సుగుణక్క, అభివృద్ధి పనులు ఇప్పిస్తామని నమ్మబలికి కొందరు కార్యకర్తలను హైదరాబాద్‌కు తీసుకెళ్లి తనపై ఆరోపణలు చేయించారని ఆరోపించారు. పార్టీ ప్రయోజనాల కోసం కాకుండా వ్యక్తిగత రాజకీయ లాభాల కోసం అలాంటి కార్యక్రమాలు నిర్వహించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించే చర్యలు చేపట్టే వారు చివరకు కార్యకర్తలకే సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. తనపై వస్తున్న "నాన్-లోకల్" ఆరోపణలకు సమాధానంగా సుగుణక్క భావోద్వేగంగా స్పందించారు. "నేను సిర్పూర్ (యూ) మండలం పుల్లార గ్రామంలో జన్మించిన ఆదివాసి మహిళను. కొమురం భీమ్ నేలపై పుట్టి, ఈ మట్టిలోనే పెరిగాను. ఈ జిల్లా ప్రజల మధ్యే నా రాజకీయ జీవితం ప్రారంభమైంది. అలాంటి నన్ను నాన్-లోకల్‌గా ప్రచారం చేయడం రాజకీయ దివాళాకోరుతనమే కాకుండా జిల్లా ప్రజలను, ఆదివాసీ సమాజాన్ని అవమానించడమే" అని అన్నారు. తన రాజకీయ ప్రస్థానాన్ని వివరిస్తూ, 1995లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీటీసీగా ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికై రాజకీయాల్లో అడుగుపెట్టానని చెప్పారు. అప్పటి నుంచి నేటి వరకు పార్టీ మారకుండా కాంగ్రెస్ జెండా కిందే పనిచేస్తున్నానని తెలిపారు. ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సమయంలో కూడా పార్టీ తనపై విశ్వాసం ఉంచి అవకాశాలు కల్పించిందని, తన సేవలను గుర్తించిన



కాంగ్రెస్ అధిష్ఠానం టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా, అనంతరం డీసీసీ అధ్యక్షురాలిగా నియమించిందన్నారు. అలాంటి నిర్ణయాలను కొందరు బహిరంగంగా వ్యతిరేకించడం అంటే పార్టీ అధిష్ఠానాన్నే ప్రశ్నించడం అవుతుందని వ్యాఖ్యానించారు. పదవులు ఆశించి అవి దక్కకపోవడంతో కొందరు నేతలు అసంతృప్తిని పార్టీపైకి మళ్లిస్తున్నారని ఆమె ఆరోపించారు. కార్యకర్తలను రెచ్చగొట్టి పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తున్నారని, ప్రజల మధ్య కాంగ్రెస్‌ను బలోపేతం చేయాల్సిన బాధ్యత ఉన్న నాయకులే వర్గ రాజకీయాలకు పాల్పడటం బాధాకరమన్నారు. "నేను ఎవరిపైనా వ్యక్తిగత కక్షతో రాజకీయాలు చేయను. అయితే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే చర్యలను మాత్రం ఉపేక్షించను. కాంగ్రెస్ వ్యక్తుల పార్టీ కాదు.. కార్యకర్తల పార్టీ. ప్రతి కార్యకర్తకు సమాన గౌరవం దక్కేలా నేను పనిచేస్తున్నాను" అని సుగుణక్క స్పష్టం చేశారు. పార్టీ నిర్ణయాలను బహిరంగంగా వ్యతిరేకిస్తూ గాంధీభవన్‌ను వ్యక్తిగత రాజకీయాల వేదికగా మార్చిన వారిపై కాంగ్రెస్ అధిష్ఠానం తగిన సమయంలో చర్యలు తీసుకుంటుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా ఐక్యంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాపర్తి మురళి, మీర్ కాసిమ్ ఇమ్రాన్, సుజియత్, రషీద్, కిషన్ గౌడ్, గణపతి, మెంగజీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదవేణి మల్లేష్, తారీక్, కట్కూర్ భీమ్రావు, శోభన్, చిరంజీవి, ప్రకాష్, బాదు పటేల్, శంకర్, పంచాయతీరాజ్ సంఘటన జిల్లా కో-ఆర్డినేటర్ కోవ ఇందిరా, ఆత్మ చైర్మన్ గడ్డల సత్తయ్య, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు కమల్ నాథ్ రెడ్డి, నాంపల్లి శంకర్, వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలే తెలంగాణకు దిక్సూచి

ఆసిఫాబాద్ ఆగస్టు 6 ప్రజా జ్యోతి తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని కెరమెరి మండలం అంకుసాపూర్ గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ గౌరవ సర్పంచ్ టేకం గంగారం, గ్రామపంచాయతీ కార్యదర్శి జాడి కవిత, ఉప సర్పంచ్ దుర్గం లక్ష్మి, గ్రామపంచాయతీ సిబ్బంది దుర్గం మహేశ్వర్, గ్రామస్తులు విజయ్ తదితరులు పాల్గొని జయశంకర్ చిత్రపటా నికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ అభివృద్ధి, స్వాభిమాన పరిరక్షణ కోసం జయశంకర్ చూపిన బాటలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పాల్గొన్న వారు పిలుపునిచ్చారు.

## ఇందాపూర్‌లో ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు




**కెరమెరి, ఆగస్టు 6 ప్రజా జ్యోతి** కెరమెరి మండలం ఇందాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో ఇందాపూర్ సర్పంచ్ దుర్గం బుచ్చయ్య, నిషాని గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబారావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ అందించిన భావజాలం, మార్గదర్శకత్వం చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సైద్ధాంతిక బలం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.జయశంకర్ సార్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొని జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్.

**మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి.**



**లక్షెట్టిపేట, ఆగస్టు 06(ప్రజాజ్యోతి) :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకరని లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి అన్నారు. పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం ఘనంగా ఆయన జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ దొంత అంజలి, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పాంజలి ఘటించి ఆయన తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దొంత అంజలి, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాలను, నీళ్లు, నిధులు, నియామకాలలో జరిగిన వివక్షను ప్రజలకు స్పష్టంగా వివరించిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లో నాటుతూ, జీవితాంతం ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి ఆయన వేసిన పునాదులే ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి బాటలు వేసాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్ పర్సన్ మోత్కూరి రాజేశ్వరి, వార్డ కౌన్సిలర్లు కొ ఆప్షన్ మెంబెర్స్ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# టిబీజీకేఎస్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ 92వ జయంతి వేడుకలు

**మంచిర్యాల, 6, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణ జాతిపిత, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతి సందర్భంగా గురువారం శ్రీరాంపూర్ ఏరియా లోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబీజీకేఎస్) కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. సంఘం ప్రధాన కార్యదర్శి కే. సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ , తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. జీవితాంతం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటం భావితరాలకు ఆదర్శమని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంత బలాన్ని అందించిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడిన



నాయకులు, ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారానే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబీజీకేఎస్ నాయకుడు బండి రమేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నిత్యం సజీవంగా ఉంచుతూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

# ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్ ఆగస్టు 6 ప్రజా జ్యోతి** జిల్లాలోని ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామ శివారులో గల 79, 80 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూమిని కాగజ్ నగర్ రాజస్వ అధికారి చెన్నూరి కిష్టయ్య, రెవిన్యూ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు కాపు వాడలో ఓ వ్యక్తి రహదారిని ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్నాడని, ఓ వెంచర్ లో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని ప్లాట్లు చేశారని వచ్చిన ఆరోపణలపై అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు, భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించిన వారిపై




కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులకు హద్దులు నిర్ధారించి స్వాధీన పరుచుకోవాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మధుకర్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# నేరడిగొండలో ' త్రినేత్రనిఘా

**: ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాల ఏర్పాటు**

**నేరడిగొండ ఆగస్టు 06(ప్రజాజ్యోతి):** ప్రజల భద్రత, నేరాల నియంత్రణ వంటి అనేక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లు, బస్టాండ్, మార్కెట్ ప్రాంతం, రద్దీ ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్ నేరడిగొండ సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి, విడిసి చైర్మన్ ఏలేటి రవీందర్ రెడ్డి,ఉప సర్పంచ్ గోతి గులాబ్ సింగ్ ల దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి పాలకవర్గంతో కలిసి ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటు వలన దొంగతనాలు, గొడవలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు మరింత సురక్షితంగా భావిస్తారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వీడియో ఆధారాలు దర్యాప్తుకు ఎంతో ఉపయోగపడతాయి. నేరడిగొండ వారసంతలో వేలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తారు. అక్కడ సీసీ కెమెరాలు ఉంటే దొంగతనాలు, పిల్లలు తప్పిపోవడం వంటి ఘటనలను





నివారించవచ్చు. భద్రతా వాతావరణం ఏర్పడి వ్యాపారులు, ప్రజలు మరింత విశ్వాసంతో తమ పనులు చేసుకోగలుగుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నారు.

# వరద బాధిత రైతులకు ఉచితంగా విత్తనాల పంపిణీ

**ప్రత్యేక ఏటా ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న ' జై హనుమాన్ ఫర్టిలైజర్ ' బేల**

**ఆధ్యాత్మిక కార్యాక్రమలకు, కష్టాల్లో ఉన్నవారికి తన వంతు సహాయం చేస్తానంటున్న యువ వ్యాపారవేత్త 'ఇత్తడి సుశాంత్ రెడ్డి**






**అదిలాబాద్ టౌన్ ,ఆగస్టు 6 , (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ మహారాష్ట్ర సరిహద్దున పెనుగంగ వరదల కారణంగా పంటలు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు జై హనుమాన్ ఫర్టిలైజర్స్ బేల యజమాన్యం అండగా నిలిచింది. సంస్థ ఆధ్వర్యంలో గురువారం రైతులకు 1.30 లక్షల విలువైన పత్తి ,కంది విత్తనాలను పంపిణీ చేసి ఉదారత చాటింది. ఇటీవలే కురిసిన అకాల వర్షాలు పెనుగంగా నది ప్రవాహం కారణంగా పరిసర ముంపు గ్రామాల్లో వేలాది ఎకరాల్లో సాగుచేసిన పత్తి సోయా కంది పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతుల దుస్థితిని గుర్తించిన జై హనుమాన్ ఫర్టిలైజర్స్ యజమాన్యులు ఇత్తడి సుశాంత్ రెడ్డి తండ్రి రాజారెడ్డి తమ వంతు సామాజిక బాధ్యతగా విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత రైతు కపిల్ మాట్లాడుతూ వరదలతో పంట మునిగి రైతులుకష్టాల్లో ఉన్నారని తెలుసుకొని ఉచిత విత్తనాలు అందించినందుకు జై హనుమాన్ ఫర్టిలైజర్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇవే కాకుండా ఇత్తడి సుశాంత్ రెడ్డి ప్రతి ఏటా వేసవిలో తన విత్తనాల ఎరువుల దుకాణంలో స్వచ్ఛమైన చల్లని త్రాగునీటిని అందజేస్తున్నారు. తన స్వగ్రామమైన అవల్ పూర్ లో ప్రతి ఏటా వినాయక చవితికి అన్నదాననికి సన్నపు బియ్యన్ని బేల మండలంలో ఎక్కడ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉన్న ముందుండి తన వంతు సహాయ సహకారాలను అందిస్తున్నారు.యువ వ్యాపారవేత్త ఇత్తడి సుశాంత్ రెడ్డి మాట్లాడుతూ సంపాదించిన దానిలో 10% కష్టాల్లో ఉన్నవారికి సహాయ పడడమే నా ప్రముఖ దేయమని చెప్పారు. ఆపదలో ఉన్నవారికి సహాయం చేసిన వారి దీవెనలు ఆశీర్వాదంతో ఆ భగవంతుడు అండగా ఉంటారని చెప్పారు.

# కుమారి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల జాబితా పరిశీలన



**నేరడిగొండ ఆగస్టు 06( ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని కుమారి గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల కార్యాలయ సూపర్నింటెండెంట్ శ్యామ్ సుందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న , ఉప సర్పంచ్ ఆడేపు రవి, పంచాయతీ కార్యదర్శి దత్తహరిలతో కలిసి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు ఉన్న ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రస్తుతం ఎలాంటి నివాసాలలో ఉంటున్నారు, రేకుల ఇండ్లు, పెంకుటిల్లు లేదా గుడిసెలలో జీవనం సాగిస్తున్నారా అనే అంశాలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా సూపరింటెం డెంట్ శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో ఉన్న వివరాలను సేకరించి నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు. అర్హులకు పక్కా ఇండ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కారోబార్ రాజు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేరడిగొండ మండల కాంగ్రెస్ కమిటీ సమీక్ష సమావేశం

**- 21 మందితో నూతన మండల కమిటీ ఎంపిక**




**నేరడిగొండ ఆగస్టు 06 ( ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా నేరడిగొండ మండల కాంగ్రెస్ కమిటీ సమీక్ష సమావేశం గురువారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విశేషంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డితో పాటు నూతన మండల అధ్యక్షుడిని పలువురు నాయకులు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

**21 మందితో నూతన మండల కమిటీ:**

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు గాను 21 మంది సభ్యులతో నూతన మండల కమిటీని ఎంపిక చేసినట్లు కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు. ఈ జాబితాను జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు నరేష్ జాదవ్ ఆమోదం కోసం అందజేయనున్నట్లు తెలిపారు. డీసీసీ అధ్యక్షుల ఆమోదం లభించిన అనంతరం కమిటీ సభ్యుల వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు.

**కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలు:**

అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. నూతనంగా ఎంపికయ్యే కమిటీ సభ్యులు పూర్తి బాధ్యతాయుతంగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ బలోపేతానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.

## ఖానాపూర్ లో ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళి

**తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్**

**మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక**




ఖానాపూర్ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి) తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేమని అని ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మహేందర్ అన్నారు పట్టణం లోని మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం ఘనంగా నివాళు లర్పించారు తెలంగాణ సాధించడానికి వ్యూహరచన చేసి ఉద్యమానికి భూతమై స్వరాష్ట్ర సాధన సాధ్యమయ్యేలా చేసిన శక్తి జయశంకర్ అని పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ కౌన్సిలర్ గుమ్ముల ఆనంద్ కుమార్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ నాయకులు బండి ప్రకాష్ గౌడ్ మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సంస్కృతి చిహ్నం బోనాల పండగ

**విజేత పాఠశాలలోసంబరాలు**





**ఖానాపూర్ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం బోనాల పండుగని ఈ మేరకు మండలంలోని విజేత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం సిబ్బంది గురువారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బోనాల కార్యక్రమానికి విద్యార్థులు పోతరాజు, అమ్మవారి వేషాధారణలో ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని పేర్కొన్నారు. బోనాల ఉత్సవాలు రాష్ట్రం లోని ప్రతి పల్లె లో వైభవంగా నిర్వహిస్తున్నారన్నారు.పాఠశాల ఉత్సవాల్లో భాగంగా ముందుగా దుర్గా మాత చిత్రపటానికి పూల మాల వేసి పూజలు చేశారు.విద్యార్థులు అమ్మవారికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. అంతకుముందు పోతరాజుల విన్యాసాలు చూపరులను ఆకట్టు కున్నాయి.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాస్ తో పాటు ప్రిన్సి పాల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పోషకులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మస్కాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలు

**ఖానాపూర్ ఆగస్టు 6( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలం మస్కాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ (ఉన్నత) పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలను గురువారం రోజున ప్రధానోపాధ్యాయులు, జాడి శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలంగాణ సిద్ధాంతకర్తగా ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు, ఆయన అందించిన స్ఫూర్తి అమూల్యమైనవని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన జీవితాంతం పడిన తపనను, వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపు




నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోనగిరి నరేందర్, తొంటి శంకర్, కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య, షేక్ ఇమ్రాన్, శోభారాణి, దీప్తి, కిషన్ ప్రసాద్, సయ్యద్ ఫరాజ్, షఫీ, లక్ష్మణ్ రావు, రవి, విజయకుమార్ తదితర ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మస్కాపూర్ ఉపాధ్యాయుని ఉదారత

**ఖానాపూర్ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం ఉపాధ్యాయుడి బాధ్యత మాత్రమే కాదు, వారి ఎదుగుదలకు అవసరమైన సాయం అందించడం ఒక ఉన్నతమైన మానవీయ గుణమని నిరూపించారు జెడ్పీహెచ్ఎస్ మస్కాపూర్ పాఠశాల తెలుగు స్కూల్ అసిస్టెంట్ వెన్నం అంజయ్య. గురువారం పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల సందర్భంగా తరగతి గది ప్రాజెక్టు పనుల కోసం విద్యార్థులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో, 7వ తరగతి విద్యార్థులకు అవసరమయ్యే చార్టులు, కలర్ పేపర్లు ఇతర ప్రాజెక్ట్ సామగ్రిని ఉపాధ్యాయుడు తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి పంపిణీ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా, విద్యార్థుల అభ్యసనానికి తోడ్పాటు నందించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యా




యులు జాడి శ్రీనివాస్ పేర్కొన్నారు. విద్యార్థుల పట్ల అంజయ్య చూపిన ప్రేమాభిమానాలను, ఉదార స్వభావాన్ని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం జయంతి వేడుకల సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

## బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలు నాయకులకుఘన నివాళి



**ఖానాపూర్ ఆగస్టు 6( ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని టిఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు గురువారం ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులు, స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆచార్య అందించిన సిద్ధాంత బలం, చేసిన త్యాగాలు, చూపిన మార్గదర్శకం చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మ గౌరవం, స్వాభిమానం కోసం ఆయన చేసిన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు

# నిర్మల్‌లో సేంద్రీయ వ్యవసాయానికి పెద్దపీట



**పంట మార్పిడి విధానాలపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలి**

**రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 6 ,(ప్రజాజ్యోతి ).** రాష్ట్రంలో సేంద్రీయ వ్యవసాయ సాగును ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి స్పష్టం చేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, అధికారులతో కలిసి సేంద్రీయ వ్యవసాయం, మార్కెటింగ్, ఉద్యానవన పంటల సాగు, ప్రభుత్వ ప్రోత్సాహం, రైతుల సంక్షేమం తదితర అంశాలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతాలాపనతో సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ రైతులు సేంద్రీయ సాగుపై దృష్టి పెట్టాలని, సంప్రదాయ పద్ధతులకు స్వస్తి చెప్పి పంట మార్పిడి విధానాలను విధిగా పాటించాలని పిలుపునిచ్చారు. సేంద్రీయ



పంటల ఉత్పత్తుల నాణ్యత పరీక్షల నిమిత్తం ప్రభుత్వం ప్రత్యేక విధివిధానాలను రూపొందిస్తోందని వెల్లడించారు. ప్రస్తుతం మార్కెట్‌లో సేంద్రీయ ఉత్పత్తులకు అద్భుతమైన డిమాండ్ ఉందని, రైతులు పండించిన పంటలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. కమిషన్ సభ్యులు మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలోని రైతులకు సరిపడినంత ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని, అవసరానికి మించి రసాయనిక ఎరువులు వాడకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. పోడు భూముల సమస్యలు, మార్కెటింగ్ సదుపాయాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతు జిల్లాలో పంట మార్పిడి విధానాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. నిర్మల్ జిల్లాలోని దాదాపు 2 లక్షల మంది రైతులు వరి, మొక్కజొన్న, జొన్న, సోయా, కందులు వంటి పంటలను ఎక్కువగా పండిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఆయిల్ పామ్, పండ్లు, కూరగాయలు, పూల సాగు వంటి ఉద్యానవన రంగం వైపు రైతులను మళ్లిస్తున్నట్లు చెప్పారు. శ్రీరాంసాగర్, కడెం, గడ్డెన్నవాగు, స్వర్ణ ప్రాజెక్టుల కింద జిల్లాలో సాగు విస్తీర్ణం విస్తారంగా ఉందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం



దాదాపు 20 వేల ఎకరాల్లో ఉద్యానవన పంటల సాగు జరుగుతుండగా ఇందులో 8,300 ఎకరాల్లో ఆయిల్ పామ్, 5 వేల ఎకరాల్లో పసుపు సాగవుతున్నాయని వివరించారు. ఈ ఏడాది ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని అధిగమించామని తెలిపారు. రెవెన్యూ మ్యాపులు లేని 14 గ్రామాల్లో దాదాపు 30 వేల ఎకరాలకు గాను సర్వే చేపడుతున్నామని, అలాగే మరో 70 గ్రామాల్లో 62 వేల ఎకరాల భూముల సర్వే పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. భూ భారతి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాములు నాయక్, కె.వి.ఎన్. రెడ్డి, భవానీ రెడ్డి, రామ్‌గోపాల్ రెడ్డి, సునీల్ కుమార్, గంగాధర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డి.ఎఫ్.ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో బోనాల పండుగ ఉత్సవాలు



సోన్, ఆగష్టు 06(ప్రజా జ్యోతి): ఆషాఢ మాసంలో భాగంగా గురువారం ప్రాథమిక పాఠశాల సిద్దులకుంట గ్రామంలో బోనాల పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాండు మేళలతో, పోతరాజుల, విన్యాసాలతో నృత్యలాతో,విద్యార్థిని,విద్యార్థులతో గ్రామ వీదుల గుండా ఊరేగింపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తాటికొండ రాజేశ్వర్ ఉపాధ్యాయులు పి. నర్సారెడ్డి, గృశాలి, విందులు పాల్గొన్నారు.

## ఘనంగా బి ఆర్ఎస్ యువ నాయకుడు సతీష్ పవార్ జన్మదిన వేడుకలు

**మాజీ మంత్రి జోగు రామన్న చేతుల మీదుగా విద్యార్థుల కు బ్యాగ్స్, నోట్ బుక్స్, బాటిల్స్ పంపిణి**



అదిలాబాద్ టౌన్ ,ఆగష్టు 6 ( ప్రజా జ్యోతి ) బేల మండల బి ఆర్ ఎస్ ప్రముఖ యువ నాయకులు, అదానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ సతీష్ పవార్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని గణేష్ గార్డెన్ లో గురువారం కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న హాజరై సతీష్ పవార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తన జన్మదిన పురస్కరించుకొని పోనాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాజీ మంత్రివర్యులు జోగు రామన్న చేతుల మీద ఉచితంగా విద్యార్థులకు బ్యాగ్స్, నోటుబుక్స్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేసారు. జోగు రామన్న మాట్లాడుతూ మన బి ఆర్ ఎస్ యువ నాయకులు సతీష్ పవార్ అధికారంలో ఉన్న లేకున్నా తన అదాణేశ్వర ఫౌండేషన్ ద్వారా బేల మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ప్రజలకు అండగా ఉండి, బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. సతీష్ పవర్ మాట్లాడుతూ నాపై అభిమానంతో జన్మదిన వేడుకలకు వచ్చిన మాజీ మంత్రి జోగు రామన్న, ప్రముఖ బి ఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఏటా అదాణేశ్వర్ ఫౌండేషన్ ద్వారా సతీష్ పవార్ తండ్రి ప్రకాష్ పవార్ తన వంతు కష్టాల్లో ఉన్న నిరు పేదలకు సహాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ గ్రంథాలయ చైర్మన్ రావుత్ మనోహర్ , బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కళ్లెం ప్రమోద్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు దేవన్న, గంభీర్ టాక్రె , విపిన్ కోడె, మస్కె తేజరావు, శత్రు ఘన్, విశాల్ గోడే, బాల్ చందర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడదాం... ప్లాస్టిక్ ని నిషేధిద్దాం

**ఎంపీఓ జె. జ్యోతి దుకాణ సముదాయ యజమానులకు నోటీసులు అందజే సిన ఎంపీఓ జ్యోతి..**



సోన్, ఆగష్టు 06(ప్రజా జ్యోతి): ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం.. అని ఎంపిఓ జె.జ్యోతి అన్నారు. గురువారం మండలంలోని న్యూ వెల్మల్ గ్రామాన్ని ప్లాస్టిక్ రైతు గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో వ్యాపార ,దుకాణ సముదాయాల వద్దకు వెళ్లి, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలపై దుకాణదారులకు అవగా కల్పించి, వివరించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించాలని ఆమె అన్నారు. ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లను ఇతర ప్లాస్టిక్ వస్తువులను విక్రయించకూడదని దుకాణదారులకు హెచ్చరించారు. దుకాణ సముదాయాల వద్ద పరిశుభ్రత పాటించాలని, లేనియెడల పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం తగు చర్యలు తీసుకొని జరిమానా విధిస్తామని తెలిపారు. అనంతరం దుకాణ సముదాయాల యజమానులకు నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భూపాల్ రెడ్డి కారోబార్ ప్రవీణ్, జిలకర వేణు భాస్కర్, భోజన్న, ధోని భీమేష్ దుకాణ సముదాయదారులు తదితరులు ఉన్నారు.

## ఇక నుంచి కాగితరహిత విధానంలోనే ఐఎఫ్ఎంఎస్ బిల్లులు సమర్పించాలి

**జిల్లా ఖజానా అధికారి సరోజ**



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 6,( ప్రజాజ్యోతి ). రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన కాగిత రహిత విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఐఎఫ్ఎంఎస్ ద్వారా పేపర్‌లెస్ బిల్లుల సమర్పణ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించిందని జిల్లా ఖజానా అధికారి సరోజ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ ఆదేశానుసారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధిన బిల్లులన్నిటినీ ఆగస్ట్ 15 వ తేదీ నుండి ఆన్లైన్ లో మాత్రమే సమర్పించాలని ఆమె వివరించారు. ఈ విధానం అన్ని ప్రభుత్వ శాఖలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. జిల్లా లోని అందరూ డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ ఆఫీసర్స్(డీడీఓ) ఇకపై బిల్లులను ఆన్‌లైన్‌లో మాత్రమే సమర్పించాలన్నారు. బిల్లులతో పాటు అవసరమైన స్కాన్ చేసిన ఆధార పత్రాలను తప్పనిసరిగా జత చేయాలి అని తెలిపారు. సమర్పించే పత్రాలన్నీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం – 2000 ప్రకారం చెల్లుబాటు అయ్యే డిజిటల్ సంతకంతో ధృవీకరించాలని పేర్కొన్నారు. 15 ఆగస్టు 2026 నుంచి ట్రెజరీ కార్యాలయాలకు హార్డ్ కాపీ బిల్లులను (కాగిత రూపంలో) సమర్పించరాదని వివరించారు. జిల్లాలోని అన్ని ఉపకోశాధికారి కార్యాలయ అధికారులు (ఎస్టీవో) తమ పరిధిలోని అన్ని కార్యాలయాలకు ఈ ఆదేశాలను తెలియజేసి అమలు చేయాలి అని ఆదేశించారు. ఈ నిర్ణయం ద్వారా బిల్లుల సమర్పణ, పరిశీలన, ఆమోద ప్రక్రియ పూర్తిగా డిజిటల్ విధానంలోనే నిర్వహించబడుతుందని ఆ ప్రకటనలో తెలిపారు.

## నాగభూషణ విద్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి



బాసర, ఆగస్ట్ 6 (ప్రజా జ్యోతి) బాసర మండల కేంద్రంలోని నాగభూషణ విద్యాలయంలో తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్త, విద్యావేత్త ప్రొఫెసర్ జయ శంకర్ సార్ జయంతిని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ బాబురావు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా, తొలి మలిదశ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయ శంకర్ సార్ అని కొనియాడారు. ఇందులో వైస్ ప్రిన్సిపల్ సులోచన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ శిశుమందిర్ లో ఘ నంగా ఆషాఢ మాసం బోనాల పండుగ, గోరింటాకు సంబరాలు





ఇచ్చోడ, ఆగష్టు 6, (ప్రజా జ్యోతి ) ఇచ్చోడ మండల కేంద్రములోని స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఆషాఢ మాసంలో జరుపుకొనే బోనాల పండుగ, ఆషాఢ మాసంలో వేసుకొనే గోరింటాకు పండగ సంబరాలను గురువారం ఘనంగా నిర్వ హించారు. నైవేద్యం బోనాల కుండలలో వండి అమ్మవారి కి సమర్పించారు. విద్యార్థులు అమ్మవారు పోతురాజుల వేషధారణలో ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆక ట్టుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ఉపాధ్యాయులు అంగ రాజేశ్వర్ మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలు, భారతీయ సాంప్రదాయాలు ఆచరించేందుకు విద్యార్థులను ప్రోత్సహించడంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పా ఠశాలలు ముందు ఉంటాయని, అందరూ మన సంస్కృతి సాంప్రదాయాల ను మర్చిపోకుండా ఆచరించాలని అన్నారు. ప్రధానాచా ర్యులు సంతోష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయమైన బో నాల పండుగ ఉత్సవాలు ఈ సంవత్సరం జులై 16 న గోల్కొండలో, జులై26 న సి కింద్రాబాద్ మహంకాళీ బో నాలు, లాల్ దర్వాజా బోనాలు ఈ నెల 10వ తేదీతో ముగుస్తాయి అని పాఠశాల విద్యార్థులకు చిన్నప్పటి నుంచే దేశ, రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలను పరిచయం చేసి ఆచరించే లాచే సేందుకు ఇలాంటి కార్య క్ర మాలను పాఠశాలలో నిర్వ హిస్తామని అన్నారు. విద్యార్థులకు నైవేద్యం తయారీ విధానం అలాగే అమ్మవారు, పోతురాజుల పరిచ యం, 9, సంస్కృతిక, కళల పట్ల అవగాహన కలుగు తుందన్నారు. గోరింటాకు పెట్టుకోవడంలో సైన్స్‌లో దాగి ఉందని, ఆషాఢ మాసంలో వర్షాకాలంలో సూక్ష్మ జీవులు చేతుల కు అంట కుండా ఉండేందుకు గోరింటాకును ఒక ఆంటీ బయోటిక్ లాగా ఉపయోగిస్తారు అని అన్నారు. ఈ కార్యక్ర మంలో పోషకులు శ్రీకాంత్, నాగేందర్, ఆచార్యులు ఉషారాణి, భారతి సుజాత, మంజుల, సింధుజ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి యోగ పోటీల్లో నాగభూషణ విద్యాలయం విద్యార్థుల సత్తా

**ఆరుగురు విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ -- రాష్ట్ర స్థాయికి ఎంపిక**



**బాసర, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కల్లూరులోని సాయిబాబా టెంపుల్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన పోటీల్లో బాసరలోని నాగభూషణ విద్యాలయం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. పోటీల్లో ఎం. చంద్ర తేజ్ (9వ), సీహెచ్. అవంతి (10వ), దీపక్ (7వ), జి. మనీష్, డి. అవినాష్, బి. సాయి గోల్డ్ మెడల్స్ సాధించి జిల్లా స్థాయిలో ప్రతిభ చాటడంతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని యోగ కోచ్ మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ సులోచన, పిఈటి ఉపాధ్యాయుడు నవీన్‌తో పాటు ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించి సన్మానించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ఇదే స్థాయి ప్రతిభ కనబర్చి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపల్ ఆకాంక్షించారు.

## డిగ్రీ ప్రవేశాలకు చివరి అవకాశం...

**దోస్త్ స్పెషల్ డ్రైవ్ షెడ్యూల్ విడుదల**

**ఆదిలాబాద్ గిరిజన డిగ్రీ క ళాశాల విద్యార్థికి సిపి గేట్ లో రెండో ర్యాంక్**

**గిరిజన డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ శివకృష్ణ**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 6, (ప్రజా జ్యోతి )** డిగ్రీ ప్రవేశాలకు మరోసారి ప్రభుత్వం చివరి అవకాశం కల్పించిందని,దోస్త్ స్పెషల్ డ్రైవ్ షెడ్యూల్ విడుదల అయిందని స్థానిక గిరిజన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా క్టర్ ఎం శివకృష్ణ తెలిపారు. ఆగస్టు 6 నుండి 11 వరకు ఇదే చివరి అవకాశమని, డి గ్రీలో ఇంకా అడ్మిషన్ పొంద నిగిరిజన విద్యార్థులు తమ కళాశాలలో మిగిలి ఉన్న సీ ట్ల కొరకు సంప్రదించగలరని, వివరాలకు 98 493 90 495 సంప్రదించాలని సూచించారు. అలాగే తమ కళా శాల విద్యార్థి బి శుభం కు రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల ఎంట్రన్స్ కోసం నిర్వ హించిన సిపి గెట్ 2026లో చరిత్ర విభాగంలో రెండో ర్యాంకు లభించడం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సి పల్ తెలిపారు. ఈ సందర్భముగా విద్యార్థిని కళాశాల అధ్యాపకులు అభినందించారు.

## నేరడిగొండలో సెంట్రల్ లైబ్రరీ కావాలి... ఎమ్మెల్యేను కోరిన మహిళా నాయకులు



**నేరడిగొండ ఆగస్టు 06( ప్రజా జ్యోతి ):** నేరడిగొండ మండల కేంద్రంలో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని గురువారం ఐకెపి జిల్లా మాజీ అధ్యక్షురాలు ముదుకర్ వనజ, గాజుల లక్ష్మి, గోకన్వార్ కీర్తి గౌడ్, కొక్కుల లక్ష్మి లు మండల మహిళలు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు వినతిపత్రం అందజేశారు. అనేకమంది నిరోద్యోగ యువకులకు లైబ్రరీ ఏర్పాటు చేస్తే వారి భవిష్యత్తుకు బాటలు వేసినట్టే అని అన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ త్వరలోనే లైబ్రరీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులే భేష్ ,ఇక కావాలి వాళ్ళకు జోష్

**్యాసంస్థల్లో చదివే విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలి**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 6 ,( ప్రజాజ్యోతి ).**ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు అందరినీ నిరంతరం ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం రాత్రి సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీని) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేజీబీవీ పరిసరాలను పరిశీలించారు. ప్రతిరోజు పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులందరికీ అన్ని పూటలా మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. పాఠశాలలోని మొత్తం విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సంఖ్య ప్రస్తుత హాజరు, వారికి అందిస్తున్న విద్య కల్పిస్తున్న సౌకర్యాలు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఇప్పటివరకు పూర్తయిన సిలబస్ వివరాలను వారిని అడిగారు. ఇంగ్లీషు సబ్జెక్టులో పూర్తయిన పాఠానికి సంబంధించి విద్యార్థులకు పరీక్షను నిర్వహించారు. విద్యార్థులకు పెన్నులను బహుమతులుగా అందించారు. చక్కగా చదువుకుని బోర్డు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని, జిల్లాకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సబ్జెక్టుల్లో ఎటువంటి సందేహాలు ఉన్నా సంబంధిత ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులు కొత్త విషయాలు నేర్చుకోవాలన్న ఆలోచనను కలిగి ఉండాలని అన్నారు.ఈ తనిఖీలో విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ విజయకాంత్,ఎం పీడీవో లక్ష్మీ కాంతారావు, ఎంపీఓ అజీజ్ ఖాన్, సర్పంచ్ కరిపే రవళి విలాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ కారిడార్ తో స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

**ఎమ్మెల్యే పాయల శంకర్**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 6, (ప్రజా జ్యోతి )**ఆదిలాబాద్ కు ఇండ స్ట్రి యల్ కారిడార్ వస్తే స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభి స్తాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు.బోరజ్ మండలం గిమ్మ, గూడ గ్రామాల లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేపాయల్ శంకర్ ముఖ్య అతిథి గా హాజరై లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూఇండస్ట్రియల్ కారిడార్ వస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గ అభి వృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డిని కలిస్తే దాన్ని కూడా కొంతమంది రాజకీయం చే స్తున్నారని అన్నారు. ప్రభుత్వాల అందించే ఫలాలు ప్రతి ఒక్క నిరుపేదకు అందాలని తాను కృషి చేస్తు న్నానని పేర్కొన్నారు. ఈ కా ర్యక్ర మంలో సర్పంచ్ సన్నీధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ గొప్ప పట్టణంగా అభివృద్ధి

**ఎమ్మెల్యే పాయల శంకర్**

**పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 6, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణం భవి ష్యత్ లో గొప్ప పట్టణం గా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు.ఆదిలాబాద్ పట్టణలోని పలు వార్డులలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ గురువారం విస్తృతంగా పర్య టించారు. ఈ సందర్భంగా వార్డ్ నెంబర్ 8,9,40,13,14 లలో చేపట్టిన యు. ఐ. డి. ఎఫ్. నిధులతో సీసీ, డ్రైన్స్, రోడ్స్, నిర్మాణల పనులకు నాయకులతో తో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. పనులు త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశిస్తూ నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదిలాబాద్ భవిష్యత్తులో గొప్ప పట్టణంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. ఈ మేరకు ఆయా వార్డులలో రూ: 55 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. అదేవిధంగా అమృత్ పథకంలో సైతం పనులు జరుగు తున్నాయన్నారు. ఇండ స్ట్రి యల్ కారిడార్, ఎయిర్పోర్ట్ వచ్చిన తర్వాత పట్టణాన్ని ఒక ప్రణాళిక ప్రకారం అభి వృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోనే ఆదిలాబాద్ ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషా సతీష్, పలువురు కౌన్సిలర్‌లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో ఘనంగా ప్రొఫెసర్ జయ శంకర్ సార్ జయంతి వేడుకలు

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 6, (ప్రజా జ్యోతి)**తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ ఫెసర్ జయ శంకర్ సార్ జ యంతి వేడుకలను గురు వారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా జరుపు కున్నారు. జయ శంకర్ సార్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్బంగా సార్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాదన కోసం తనదైన రీతిలో చేసిన పోరాట పటిమలను, యావత్ తెలంగాణ ప్రజానీ కాన్ని చైతన్యం చేసిన విదానాన్ని కొని యాడారు. యువకులు సార్‌ను ఆదర్శంగా తీసుకొని సమస్యల సాధన కోసం, నిరుద్యోగ సమస్య నిర్మూ లన కోసం పోరాడాలని పి లుపు నిచ్చారు. ఉమ్మడి ఆ దిలాబాద్ జిల్లాలోని నిర్మల్, మంచిర్యాల, కొమరం బీమ్ ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలో వివిధ పార్టీలు, సం ఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు సార్ జయంతి వే డుకల్లో పాల్గొని ఘణంగా నివాళులు అర్పించారు.

### ఆదిలాబాద్ లో..

అదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాలలో కూడా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి తదితర పార్టీల నేతలు సార్ కు ఘణంగా నివాళు లు అర్పించారు.

### బి ఆర్ ఎస్ పార్టీ ఆద్వర్యం లో

బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సా ర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.ప్రొఫె సర్ జయ శంకర్ సార్ 92వ జయంతి వేడుకలను ఆది లాబాద్ జిల్లాలొ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి మాజీ మంత్రి జోగు రామన్న ముఖ్య అతిథిగా హాజరై, ప్రొఫెసర్ జయ శంకర్‌సార్ విగ్రహానికి పూలమాలు వేసి ఘననివాళులు అర్పించారు ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన సేవలు చిరస్మరణీయ మని కొని యాడారు. తెలంగాణ ఉద్య మానికి ఆయన సిద్ధాంతాలు, మార్గదర్శకత్వం ఎంతో ప్రేరణగా నిలిచాయని పేర్కొన్నారు. తెలంగాణ సమాజం ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మరో సారి తెలంగాణ అస్తత్వాన్ని దెబ్బతీసేలా కు ట్రలు పన్నుతున్నారని, వా టిని తిప్పికొట్టే ఆలోచనలలొ బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. బి ఆర్ఎస్ పార్టీ ప్రొఫెసర్ జయ శంకర్ సార్ ఆశయ సాధన లక్ష్యం గా పనిచేస్తూ ముందుకు పో తుందన్నారు.ఈ కార్యక్రమంలొ పట్టణ అధ్యక్షులు అజయ్, ఇజ్జగిరి నారాయణ, యునిస్ అక్బానీ, మెట్టు ప్రహ్లాద్, అశోక్ స్వామి, దమ్మ పాల్, కస్తాల ప్రేమల, సాజిదో ద్దీన్, సలీమ్,



బుట్టి శివ, బట్టు సతీష్ తదితరు లు పాల్గొన్నారు.

### బిజేపి ఆద్వర్యంలో....

ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధన కోసం సర్వస్వం త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్ అన్నారు.గురువారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయ శంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలు, త్యాగాలను స్మరించు కుంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. తెలంగాణ సాధన కోసం సర్వస్వాన్ని త్యాగం చేశారని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏ ర్పాటు ఆవశ్యకతను తెలియచేసిన గొప్ప మేధావి అని కొనియా డారు. మలిదశ పోరాటంలో క్రియాశీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. ఆమహనీయుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటు పడాలని పిలుపు ని చ్చారు.

### కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో...

ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమానికి ఆయన చేసిన విశిష్ట సేవలను స్మరించు కుంటూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన అవసరాన్ని సమాజానికి, వి ద్యార్థులకు మేధావులకు విస్తృతంగా వివరించి ఉద్య మానికి బలమైన ఆలోచన పునాది వేశారని, తన ఉపన్యాసాలతో చైతన్యశీ కలి గించారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్ళే విధంగా మనమందరం ముందుకు సాగాలని పిలుపునిస్తూ ఆ మహనీయునికి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించా రు. ఇందులో ఆదిలాబాద్ మాజీ డి సి సి అధ్యక్షుడు సాజిద్ ఖాన్, మాజీ మార్కె ట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షు లు అంబకంటి అశోక్, డిసి సి ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఓ కే ఆర్ ఫౌండేషన్ చేయూత

మూడు నెలల గాసం అందజేత



**ఖానాపూర్ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ వీధికి చెందిన నిరుపేద అల్లేరాజన్న సురేఖ దంపతుల 16 సంవత్సరాల కూతురు మరణించింది విషయం తెలుసుకున్న ఓకే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు వడ్డేపల్లి కృష్ణంరాజు పేద మృతురాలి కుటుంబానికి తల్లిదండ్రులకు మూడు నెలల గాసాన్ని గురువారం అందజేశారు ఉదారతతో సామాగ్రిని అంద జేసిన ఓ కే ఆర్ ఫౌండేషన్ సభ్యులకు పేద కుటుంబ కృతజ్ఞత లు తెలిపింది ఇందులో ఓకే ఆర్ మిత్ర మండలి తదితరులు పాల్గొన్నారు

## కాలభైరవ స్వామిని దర్శించుకున్న బాసర భక్తులు



**బాసర ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)** బాసర నుండి అధిక సంఖ్యలో భక్తు లు నవీపేట్ మండలం లోని బినోల లో కాలభైరవ స్వామిని బహుళ అష్ట మి నీ కాలభై రవ అష్టమిగా భావించి బాసర నుండి అధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి కాలభైరవ స్వామి దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు

# ఆర్జీయూకేటీ లొ ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**బాసర ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)**ఆర్జీయూకేటీ – బాసర ట్రిబుల్ ఐటీ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర సాధన సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలను అత్యంత శోభాయమానంగా, స్ఫూర్తిదాయక వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విశ్వవిద్యాలయ యంత్రాంగం ఘనంగా నివాళులర్పించింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ... తెలంగాణ భావజాల వ్యాప్తికి, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రజా ఉద్యమంగా మలచడానికి జయశంకర్ సార్ అందించిన దిశా నిర్దేశం చిరస్మరణీయమని కొనియాడారు. నీళ్ళు, నిధులు, నియామకాల ప్రాధాన్యతను నాటి పాలకుల వివక్షను సమాజానికి స్పష్టంగా వివరించిన మహనీయుడని గుర్తుచేశారు. విద్యార్థులు కేవలం సాంకేతిక విజ్ఞానానికే పరిమితం కాకుండా జయశంకర్ సార్ ఆదర్శాలను, క్రమశిక్షణను, సామాజిక బాధ్యతను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నూతన ఆవిష్కరణలతో దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. కల్చరల్ కమిటీ కన్వీనర్ డా. కే. రాములు పర్యవేక్షణ, నేతృత్వంలో ఈ కార్యక్రమం చక్కని క్రమశిక్షణతో, విజయవంతం గా జరిగింది. జయశంకర్ సార్ జీవితంలోని కీలక ఘట్టాలను, ఆయన పడిన శ్రమను డా.రాములు సభకు వివరించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు తెలంగాణ ప్రజా వాగ్గేయకారుల గీతాలను ఆలపించి సభను ఉత్తేజపరిచారు.ఈ వేడుకల్లో యూనివర్సిటీ అసోసియేట్ డీన్లు డా. ఎస్. విటల్, శీలం శేఖర్, ప్రో. సాగర్, డా.బి. విజయకుమార్, డా. కె.మధుసూదన్, డా. దేవరాజు,డా. గుజ్జరి శంకర్, ఆర్.కుమార్, డా. అజయ్ కుమార్, బద్రి, హరికృష్ణ, రాజు, దస్తగిరి, సతీశ్, శ్రీనివాస్,రజిత,



రాయమల్లు, ముత్యం పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సేవలను స్మరించుకున్నారు. వారితో పాటు కల్చరల్ కమిటీ సభ్యులు, వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విశ్వవిద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని శోభాయమానంగ చేశారు.

# నిర్మల్ జిల్లాలో దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక చెక్‌పోస్టులు





**24 గంటల నిరంతర నిఘా**

**అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక తనిఖీలు**

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి శర్మిల**

నిర్మల్ జిల్లాలో దొంగతనాలు మరియు ఇతర నేరాలను అరికట్టడంతో పాటు ప్రజలకు మరింత భద్రత కల్పించేందుకు నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ డా. జి. జానకి శర్మిల, ఆదేశాల మేరకు నిర్మల్ పట్టణ పరిధిలోని కీలక ప్రాంతాల్లో 7 ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి 24 గంటల పాటు నిరంతర నిఘా, తనిఖీలు నిర్వహించనున్నారు. దొంగతనాలకు పాల్పడే వ్యక్తుల కదలికలను నియంత్రించడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పోలీసుల పెట్రోలింగ్‌ను ముమ్మరం చేసి, అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయనున్నారు.

**పట్టణంలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసిన ప్రాంతాలు**

1. గజులపేట్ ఔట్‌స్కర్ట్స్
2. సెయింట్ థామస్ స్కూల్ ప్రాంతం
3. సిద్ధాపూర్
4. సోఫీ నగర్ దర్గా ప్రాంతం
5. మహాలక్ష్మి ఆలయం ప్రాంతం
6. వైఎస్ఆర్ కాలనీ రోడ్
7. మంజులాపూర్

ఈ చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పాటు పోలీస్ సిబ్బంది విధుల్లో ఉండి వాహనాల తనిఖీలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా కొనసాగిస్తారు. అదేవిధంగా పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో రాత్రి వేళల్లో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోనున్నారు. దొంగతనాలు మరియు ఇతర నేరాలకు పాల్పడే వ్యక్తులకు ఎలాంటి అవకాశం లేకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తుందని ఎస్పీ తెలిపారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నేరాల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

**ప్రజలు పోలీసులకు సహకరించాలి**

ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ డా. జి. జానకి శర్మిల సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖతో ప్రజలు భాగస్వాములు కావాలని, నేరాల నియంత్రణకు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.

# ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ ఆశయాలు భావితరాలకు ఆదర్శం

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు**

**ఐటిడిఎ కార్యాలయంలో ఘణంగా జయశంకర్ సార్ జయంతి**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 6, (ప్రజ జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చే సిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు భావితరాలకు ఆద ర్శప్రాయమని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీ డీ ఏ) ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, ఐ. ఏ.ఎస్. పేర్కొన్నారు.గురు వారం ఉదయం ఉట్నూర్ లోని సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రాజె క్టు అధికారి మంద మకరం దు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఐటీడీఏ అధికా రులు, సిబ్బందితో కలిసి ఆయన సేవలను స్మరించు కున్నారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడు తూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చా టి చెప్పిన గొప్ప మేధావి ప్రొ ఫెసర్ జయశంకర్ అని కొని యాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆయన చేసిన పరిశోధనలు, ఉద్యమం, త్యాగంచి రస్మరణీయమనిపేర్కొన్నారు. సమాజ అభివృద్ధి కోసం విద్య, సామాజిక చైతన్యం, ప్రజా సంక్షేమం ఎంతో కీలకమని ఆయన బోధిం చిన విలువలను ప్రతి ఒక్క రూ ఆచరణలో పెట్టాలని సూచించారు.గిరిజన ప్రాం తాల అభివృద్ధి, విద్యా విస్త రణ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన వంటి అంశాలలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ను సమర్థవంతంగా అమ లు చేయడం ద్వారా ప్రొఫెస ర్ జయశంకర్ ఆశయాలకు నిజమైన నివాళి అర్పించి నట్లవుతుందని అన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీతనంతో సేవలందిస్తూ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**అదిలాబాద్ టౌన్, ఆగస్టు 6 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మరియు టీఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీష్ జన్మదిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా టీఎన్జీవోస్ సంఘం ఆధ్వర్యంలో గురువారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక రిమ్స్ ఆసుపత్రి ఆవరణలో రోగుల సహాయకులకు పులిహోర ప్యాకెట్ల తోపాటు పండ్లను పంపిణీ చేశారు. సుమారు 150 మందికి పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. నవీన్ కుమార్ మాట్లాడుతూ..ఉద్యోగుల సమస్యలు, హక్కుల పరిష్కారానికి టిఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీష్ గారి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలను సీఎం తోపాటు మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారని గుర్తు చేశారు. ఆయన ఆయురారోగ్యాలతో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మారం జగదీష్ సారథ్యంలో ఉద్యోగ సేవలో ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, టీఎన్జీవో కేంద్ర కమిటీ సభ్యులు తిరుమల్ రెడ్డి, అదిలాబాద్ రూరల్ తాలూకా అధ్యక్షులు ఆసూర్ ప్రవీణ్, నవీన్, సంజయ్, అఖిల్, సోహైల్ కలీం, నితిన్, సంజయ్, రజనీకాంత్, శివరామ కృష్ణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నేడు మహాలక్ష్మి అమ్మవారి పండగ



**ఖానాపూర్ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ లోని ఆనవాయితీగా జరిగే శ్రీశ్రీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి పండగ ఉత్సవం నేడు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు గ్రామాభివృద్ధి అధ్యక్ష కార్యదర్శులు బిసి రాజన్న కార్యదర్శి ద్యావతి రాజేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు తిమ్మాపూర్ శాంతినగర్ నుండి అమ్మవారికి ఓడి బియ్యం పట్టువస్త్రాలు తో ఊరేగింపుగా శివాజీ నగర్ లోని అమ్మవారి ఆలయానికి చేరుకోవడం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ప్రారంభమైన కార్యక్రమంలో మేళ తాళాల డప్పు చప్పుల మధ్య కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారపు మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మ దయకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు పిక్స్ పార్టీ రేవంత్ శర్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు బక్క శెట్టి లక్ష్మణ్ కారింగుల రాములు గ్రామ అభివృద్ధి కమిటీ కోరుతోంది

# చిట్‌ఫండ్స్ బాధితులకు భారీ ఊరట






**93 మంది బాధితులకు రూ. 2,34,59,991/- చెక్కుల పంపిణీ**

**న్యాయం చేసిన ఆదిలాబాద్ జిల్లా పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన బాధితులు**

**ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల్లోనే పెట్టుబడులు పె ట్టాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 6, (ప్రజా జ్యోతి)** కనకదుర్గ చిట్‌ఫండ్స్ లో పెట్టుబడులు పెట్టి సంవత్సరాలుగా తమ సొమ్ము కోసం ఎదురుచూస్తున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన 93 మంది బాధితులకు న్యాయం జరిగింది. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ చొరవతో నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి ఆది లాబాద్ జిల్లాకు చెందిన దాదాపు 93 మంది బాధితుల కు రావలసిన రూ.2,34,59, 991/- విలువైన చెక్కులను అందజేశారు. కనకదుర్గ చి ట్‌ఫండ్స్ యాజమాన్యం బాధితులకు చెల్లించాల్సిన డ బ్బులను తిరిగి ఇవ్వక పో వడంతో, బాధితుల ఫిర్యా దు మేరకు ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేప ట్టారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నిందితుడిని గుర్తించి అరెస్టు చేశారు.ఈ కేసుకు సంబంధించి మరికొన్ని ఫిర్యాదులు కూడా నమోదయ్యే అవకాశం ఉందని నిందితుడికి తెలియజేయగా, బాధితులం దరికీ చెల్లించాల్సిన మొత్తా న్ని పూర్తిగా తిరిగి చెల్లించేం దుకు అతను అంగీకరించా డు. అందులో భాగంగా ఈ రోజు సబ్ రిజిస్ట్రార్ ఆధ్వ ర్యంలో 93 మంది బాధితులకు రావలసిన రూ.2,34, 59,991/- విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ మాట్లా డుతూ, ప్రజలు అధిక లాభాల పేరుతో వచ్చే మోస పూరిత పెట్టుబడి పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చట్టబ ద్ధంగా నమోదు చేయబడిన చిట్‌ఫండ్ సంస్థల్లో మాత్ర మే పెట్టుబడులు పెట్టాలని తెలిపారు. పెట్టుబడులు పెట్టే ముందు సంబంధిత సం స్థకు ప్రభుత్వ అనుమతులు, చట్టబద్ధత ఉన్నాయో లేదో తప్పనిసరిగా నిర్ధారిం చుకోవాలని ప్రజలకు సూ చించారు. పైసా పైసా కూడ బెట్టిన సొమ్ము ఏళ్ల తరబడి నిలిచిపోయిన తమ డబ్బు లను తిరిగి అందించేందుకు కేసు నమోదు చేసి, నిందితు డిని అరెస్టు చేసి, నిరంతరం చొరవ తీసుకుని, ప్రజల స మస్యను పరిష్కరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్‌తో పాటు జిల్లా పోలీసు యంత్రాంగా నికి బాధితులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందంవ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, సబ్ రిజిస్ట్రార్ చంద్రశేఖర్, ఆదిలాబాద్ టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. నాగరాజు, కనక దుర్గ చిట్‌ఫండ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తిరుపతి రెడ్డి, సంస్థ ప్రతినిధులు, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఆర్డీఓ దేవిదాసు






**సారంగాపూర్, ఆగస్టు 6: ప్రజా జ్యోతి** సారంగాపూర్ మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా మండలంలోని 54 పోలింగ్ కేంద్రాల్లో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్‌ను 100 శాతం పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న ప్రక్రియను ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, ఆర్డీఓ దేవిదాసు పరిశీలించారు.ఈ సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాలకు చెందిన బీఎల్‌ఓలు, బీఎల్‌ఓ సూపర్వైజర్లు, గ్రామ పాలన అధికారులు, ఆర్డీఓ కార్యాల య సిబ్బందితో కలిసి ప్రతి పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన (షిఫ్టెడ్), డూప్లికేట్ ఓటర్ల వివరాలను ధ్రువీకరిస్తూ నమోదు చేసిన సమాచారాన్ని పరిశీలించారు.ఆర్డీఓ దేవిదాసు మాట్లాడుతూ, సారంగాపూర్ మండలంలో ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయడంలో కృషి చేసిన తహసీల్దార్, బీఎల్‌ఓలు, బీఎల్‌ఓ సూపర్వైజర్లు, గ్రామ పాలన అధికారులు, ఇతర సిబ్బందిని అభినందించారు. సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసినందుకు ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా ప్రశంసించారు.అనంతరం 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాన్ని నూతనంగా ఏర్పాటు చేసే ప్రతిపాదనలో భాగంగా బీరవెల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఓటర్లకు అందుబాటులో ఉండే వసతులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి. విజయ్‌కాంత్ రావు, నాయబ్ తహసీల్దార్ రామ్‌చందర్, నిర్మల్ నియోజకవర్గ ఎన్నికల నాయబ్ తహసీల్దార్ గంగాధర్, బీఎల్‌ఓలు, బీఎల్‌ఓ సూపర్వైజర్లు, గ్రామ పాలన అధికారులు, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సురక్షితమైన ప్రయాణమే ఆర్టీసి అని తెలిపిన డిపో మేనేజర్ పండరి



**దిలావర్ పూర్ , ఆగష్టు 6,( ప్రజాజ్యోతి ).**సురక్షితంగా ఉండేదే ఆర్టీసీ అని నిర్మల్ డిపో మేనేజర్ పండరి అన్నారు. నిర్మల్ పట్టణంలో ఉన్న ప్రతి పల్లెకు మన బస్సు సౌకర్యం కలదు అని తెలిపారు. అలాగే ప్రజల అభ్యర్ధన మేరకు పుణ్యక్షేత్రాలకు కూడా బస్సు వేయడం జరిగింది. 35 మంది ఉంటే ఎక్కడికంటే అక్కడికి పుణ్యక్షేత్రాలకు బస్సు వేయడం జరుగుతుంది పుణ్యక్షేత్రాలలో అరుణాచలం రామేశ్వరం పూరి జగన్నాథ్, అయోధ్య, కాశి, ప్రయాగ్రాజ్, ఇలాంటి పుణ్యక్షేత్రాలకు దాదాపు 30 ట్రిప్పులు తీయడం జరిగిందని ఆయన తెలిపారు. అంతే కాకుండా ఏసీ బస్సులు నాన్ ఎసి బస్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. సుదూర ప్రాంతాలకు కూడా బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.

## సోనాలలో 'ఇందిరమ్మ ఇండ్ల' క్షేత్రస్థాయి పరిశీలన



**సోనాల, ఆగస్టు 06 ( ప్రజాజ్యోతి ) :** సోనాల మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మండల అభివృద్ధి అధికారి రత్నాకర్ రావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో మంజూరైన ఇండ్ల ప్రగతిని, నిర్మాణ స్థలాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం వేగవంతంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్మాణాల్లో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.అలాగే, ఇండ్ల నిర్మాణ ప్రాంతాల్లో తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల సిబ్బందిని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా పథకం ఫలాలు అందేలా చూడాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నాకర్ రావు పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు..

**కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చే తుల మీదుగానే ప్రతి గడప, గడపకు,అభివృద్ధి సంక్షేమ పథకాలు**

**ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు నరేష్ జాదవ్**

**గాదిగూడా మండల కాంగ్రెస్ కమిటి విస్తృత స్థాయి సమావేశం**

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 6, (ప్రజా జ్యోతి)** పార్టీ కార్యకర్తలు ఏమాత్రం అధైర్య పడవద్దని, కార్యకర్త ల చేతుల మీదుగానే ప్రతి గ డప గడపకు, ప్రతి పేద వా రికి అభివృద్ధి, సంక్షేమ పథ కాలు అందించేందుకు కృషి చేస్తామని జిల్లా కాంగ్రెస్ క మిటీ (డిసిసి) అధ్యక్షుడు న రేష్ జాదవ్ స్పష్టం చేశారు. మారుమూల గాదిగూడా మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు సీడాం వామన్ రావు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు డా. నరేశ్ జాదవ్ ఏఐసిసి టి పిసిసి ఆదేశాల మేరకు కాం గ్రెస్ పార్టీ చేపట్టిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్ర మంలో భాగంగా జిల్లాలో మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపురావుతో కలిసి పాల్గొన్నారు. ఆసిఫాబా ద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ క్క మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పిఎసి మెంబర్ ఏలేటి. అశ్విన్ రెడ్డి అదిలాబాద్ మార్కెట్ కమిటి ఛైర్మన్ భోరంచు శ్రీకాంత్ రెడ్డి, బోథ్ మార్కెట్ కమిటి ఛైర్మన్, మల్లెపూల సత్యనారాయణ,మాజీ మార్కెట్ క మిటి ఛైర్మన్ అల్లూరి సంజీ వ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటి ఓబీసీ సెల్ ఛైర్మన్ అంబకంటి అశోక్, జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షుడు కర్మాం ఖర్ బ్రిజ్ లాల్, సుదగోని సుధాకర్ గౌడ్, బగ్నూరె మాధవ్ రావ్ పటేల్,జిల్లా కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి బండి దేవి దాష్ చారి, మల్యాలకరు ణాకర్, బానోతు ప్రణీత సూ రజ్ సింగ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రాయి సిడాం హేత్మ రావ్, మండల కాంగ్రెస్ కమి టిఅధ్యక్షులు తొడసం దౌలత్ రావ్,భీమనవేణి వెంకట్ యాదవ్, మాజీ జిల్లా కాంగ్రె స్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్,మాజీ టీటీడీ బోర్డు మెంబెర్ బెజ్జంకిఅని ల్,ఇంద్రవెల్లి మార్కెట్ కమి టి వైస్ ఛైర్మన్ సోయం మారుతి, గాధిగూడ మండల సర్పంచ్‌ల పోరం అధ్యక్షురాలు మండాడి పుష్పలత జా కు, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గెడం పరశు రా మ్, సేవాదళ్ జిల్లా



కార్యద ర్శి అఫ్సర్ ఖాన్, గాదిగూడ మండల సర్పంచ్, ఉప స ర్పంచ్ లు, మాజీ ఎంపీటీ సీలు, మాజీ జడ్పీటీసీ లు మాజీ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. బుదవారం రాత్రి ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ నియో జకవర్గం గాదిగూడమండల కేంద్రంలో మండల కాంగ్రెస్ క మిటి విస్తృతస్థాయి సమా వేశం నిర్వహించారు. ఈ స మావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు డా.నరేష్ జాదవ్ మాట్లాడుతూ నూత న మండల కమిటీల నియా మకంలో ఎలాంటి వర్గ విభే దాలకు తావులేకుండా అం దరినీ కలుపుకొని పోవాల ని, సామాజిక న్యాయం పా టిస్తూ పారదర్శకంగా కమిటీ లను సిద్ధం చేయాలని సూ చించారు. ప్రతి మండల కమిటీలో మండల అధ్యక్షు నితో కలిపి మొత్తం 21 మంది సభ్యులు ఉండాలని, ఇందులో ఇద్దరు ఉపాధ్యక్షులు, నలుగురు ప్రధాన కార్యద ర్శులు (జనరల్ సెక్రటరీలు) మరియు ఎగ్జిక్యూటివ్ మెం బర్లు ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. పార్టీ కమిటీ లలో మహిళా నాయకుల కు, కార్యకర్తలకు తగిన ప్రా ధాన్యత కల్పించాలన్నారు. సీనియర్ నాయకులు,మాజీ జెడ్పీటీసీలు,మాజీ మార్కె ట్ కమిటీ డైరెక్టర్ల అనుభవాన్ని ఉపయోగించుకునేలా ప్రతి మండలంలోపొలి టికల్ అఫైర్స్ కమిటీ' (పిఏసి) ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయా లని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండల స్థాయి కమిటీ, గ్రామస్థాయి కమిటీలు, బూత్ స్థాయి, కమిటీలు, ఏర్పాటు ప్రక్రి యను ఆగస్టు 15 లోగా పూర్తి చేయాలని గడువు విధించారు. పార్టీ అభివృ ద్ధికి, ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే ప్రతి నాయకుడిని,కార్యక ర్తను పార్టీ అధిష్టానం ఖచ్చితంగా గుర్తించి తగినగౌరవం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాండ్రజి గ్రామంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు






**సారంగాపూర్, ఆగస్టు 06,ప్రజా జ్యోతి** తాంద్రజి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అన్నప్రాసన, గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొప్పుల వెన్నెల నర్సయ్య చేతుల మీదుగా ఈ కార్యక్రమాలు నిర్వహించగా, ఐసీడీఎస్ సూపర్వైజర్ భారతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించడంతో పాటు గర్భిణీ మహిళలకు సంప్రదాయ






బద్ధంగా శ్రీమంతం నిర్వహించి ఆశీర్వదించారు. అనంతరం సూపర్వైజర్ భారతి మాట్లాడుతూ, "తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా.. తల్లిపాలే చిన్నారులకు సంపూర్ణమైన ప్రధాన ఆహారం" అని తెలిపారు. ప్రతి తల్లి పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు అందించాలని, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వనజ, సరిత, గోదావరి, ఆశా కార్యకర్త గంగమణి, సీహెచ్ఓ సుజాత, చిన్నారుల తల్లులు, గర్భిణీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల కేంద్రం లో ఘనంగా శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి కలశయాత్ర



**సారంగాపూర్, ఆగస్టు 6: ప్రజా జ్యోతి** శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాయజ్ఞ కార్యక్రమంలో భాగంగా గురువారం సారంగాపూర్ గ్రామంలో కలశయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి హనుమాన్ ఆలయం వరకు సాగిన ఈ కలశయాత్రలో మహిళలు, మంగళహారతులు, కలశాలతో పాల్గొని భక్తి భావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూనేరు భూమన్న, ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి,దొడ భోజన్న, గుంజి సాయికృష్ణ, సత్యనారాయణ, వివేకానంద, వింధ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై కలశయాత్రను విజయవంతం చేశారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేశారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలి: డీఆర్ఓ రమేష్ రాథోడ్



**దిలావర్ పూర్ , ఆగస్టు 6,( ప్రజాజ్యోతి ).**దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ వసతి గృహాలను డీఆర్ఓ రమేష్ రాథోడ్ గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలం దృష్ట ఆహారం పై ఈగలు వాల కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు విద్యార్థులకు ప్రతి సబ్జెక్టు గురించీ అడిగి తెలుసుకున్నాడు వసతి గృహాల్లో పరిశుభ్రత, ఆహార నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీవో గోవర్ధన్, వార్డెన్ వనజ ఉన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు పై అవగాహన కల్పించిన హెడ్ కానిస్టేబుల్ నారాయణ




**దిలావర్ పూర్ , ఆగస్టు 6,( ప్రజాజ్యోతి ).**దిలావర్పూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు, దొంగతనాలు, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలను సమర్థంగా నియంత్రించవచ్చున్నారు. వ్యాపార సంస్థలు, దుకాణాల యజమానులు తమ ప్రాంగణాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ, హాజార్‌ఖాన్ పాల్గొన్నారు.